

2వ పేజీలో...

సిరియాపై ట్రంప్‌తో

# నెతన్యాహు చర్చలు

- సిరియాతో బ్రిటన్ దౌత్య సంబంధాలు
- 50మిలియన్ల పౌండ్ల ఆర్థిక సాయం
- గోలన్ హైట్స్ విస్తరణకు ప్రయత్నాలు

జెరూసలేం, గాజా : సిరియాలోని పరిణామాలపై, గాజాలో హమాస్ చెరలోని బందీల విడుదలపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్‌తో ఆదివారం చర్చించారు. శనివారం రాత్రి కూడా ట్రంప్‌తో మాట్లాడినట్లు నెతన్యాహు తెలిపారు. సిరియాతో ఘర్షణ పడాలని తాము అనుకోవడం లేదని నెతన్యాహు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిరియా నుండి ఎదురయ్యే ముప్పును భగం చేయడానికే తాము చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకున్నారు.



లోక్‌సభ ముందుకు

# జమిలి బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 : ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించేందుకు రూపొందించిన బిల్లు మంగళవారం లోక్‌సభ ముందుకు వెళ్లింది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం సభలో ప్రశేపెట్టింది. ఈ బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరారు. ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరపున ఎంతమంది సభ్యులు ఉంటారో స్పీకర్ సాయంత్రానికి ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉండనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత ఈ గడువును పొడిగించే అవకాశం ఉంది.



## రాష్ట్రపతి ముర్ముకు హైదరాబాద్‌లో ఘన స్వాగతం

- స్వాగతం పలికిన గవర్నర్, సీఎం
- శీతాకాల విడిది కోసం నగరానికి వచ్చిన రాష్ట్రపతి
- ఈనెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. హకీంపేట విమానాశ్రయంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెకు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో గవర్నర్, సీఎంతో పాటు మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు. రాష్ట్రపతి హకీంపేట నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్ వచ్చారు. రాష్ట్రపతి రేపు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం నిర్వహిస్తారు.



2వ పేజీలో...

శాసనసభలో హరీశ్ రావు, భట్టి

# లడాయి

అప్పులపై వాడీవేడి చర్చ
సవాళ్లు,ప్రతిసవాళ్లతో దద్దరిల్లిన సభ
అప్పులుపై చర్చకు సిద్ధమన్న హరీశ్ రావు
ఏడాదిలోనే రూ1 లక్ష 27 వేల కోట్లు అప్పు చేసిన ప్రభుత్వం
తాము చేసింది 51 వేల కోట్ల చేశామన్న భట్టి
భట్టిపై ప్రివిలేజ్ మోషన్.. చర్చ జరగాలని హరీశ్ పట్టు

అవినీతి ఆరోపణలపై

# కూడా చర్చకు రెడీ



2వ పేజీలో...

- ఈ-కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమే
- దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి
- అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు నిర్వహించాలి
- 100 శాతం రుణమాఫీ నిజమైతే రాజకీయ సన్యాసం చేస్తా
- రేవంత్ కు ఓటేసినందుకు కొడంగల్ ప్రజలు బాధపడుతున్నారు



- విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం
- తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం
- లగచర్ల ఘటనపై చర్చకు విపక్షాల పట్టు
- నిరసనల మధ్య శాసనసభ నేటికి వాయిదా

స్పోర్ట్స్ వర్సిటీ బిల్లుకు

# శాసనసభ ఆమోదం

తెలంగాణ శాసనసభ మూడు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య ఈ బిల్లులకు ఆమోదం తెలిపింది.

5వ పేజీలో...



2వ పేజీలో...

విద్యార్థులు రాష్ట్రపతిని

# ఆదర్శంగా తీసుకోవాలి

- కష్టపడితే ఏదైనా సాధించొచ్చు : సీఎం నారా చంద్రబాబునాయుడు
- ఎయిమ్స్‌లో స్నాతకోత్సవానికి హాజరైన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము



సంక్రాంతికి రేవంత్

# పూర్తి సైన్యం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని బాగా ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు లేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఢిల్లీకి చేరింది. కేబినెట్‌లో కొత్త ముఖాల జాబితా షార్ట్ లిస్ట్ చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భటి విక్రమార్క ఢిల్లీలో అధిష్ఠానం ముందు ఉంచారు.

5వ పేజీలో...




2వ పేజీలో...

తెలంగాణలో పీడీఎస్

# రేషన్ బియ్యం దందా..

బడా నేతల కనుసన్నలోనే తరలింపు!

నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17: తెలంగాణా లోనూ పీడీఎస్ రేషన్ బియ్యం అక్రమ రవాణా సంచలనం రేపుతోంది. నల్గొండ జిల్లా కేం ద్రంగా గత ప్రభుత్వం హయాం లో భారీ ఎత్తున ఏపీలోని కాకినాడ పోర్టుకు తరలించి నట్లు సమాచారం. ఇప్పటికే నలుగురిని అదుపులోకి తీసు కుని విచారించగా సంచలన విషయాలు బయటపడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో రేషన్ బియ్యం దందా వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. గత ప్రభుత్వ హయాంలోనే భారీగా రేషన్ బియ్యం దందా జరిగిన ట్లు తెలుస్తోంది. దాదాపు 10 ఏండ్లు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఈ రేషన్ బియ్యం దందా వ్యవహారాన్ని చూసీ చూడనట్లు వదిలేసిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో బియ్యం వ్యాపారాన్ని చిన్నగా ప్రారంభించాడు. అయితే పదేళ్లలో అతడి వ్యాపారం బాగా వృద్ధి చెందినట్లు సమాచారం. ఎంతలా అంటే ఉమ్మడి జిల్లాను శాసించే స్థాయికి చేరుకుందని తెలిసింది. అప్పట్లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాల ఆవిర్భావం జరిగిన విషయం తెలిసిందే. దాని అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు లీడర్ల అండదండలతో అతడు మరింత చెలరేగినట్లు.. ఇక అతడికి తోడు మరో ముగ్గురు చేతులు కలిపినట్లు తెలిసింది. రమేశ్, శివకుమార్, భిక్షపతి అనే ముగ్గురితో కలిసి సిండికేట్‌గా ఏర్పడినట్లు సమాచారం. దీంతో వీరు డీలర్ల నుంచి రేషన్ బియ్యం సేకరించి ఆ బియ్యాన్ని ఏపీలోని కాకినాడ పోర్టుకు మళ్లించి కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపణలు ఉన్నాయి. ఇక అప్పటి అధికార పార్టీ నాయకుల సపోర్ట్ ఉండటంతో పోలీసులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నలుగురు వ్యక్తులు ఇంత చేసినా.. బీఆర్ఎస్ హయంలో వీరిపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పీడీఎస్ బియ్యం అక్రమ ఉన్నారో ఆరో తీస్తోన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయంలో ఉక్కుపాదం మోపుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే ఇటీవలే కొందరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారిని విచారించగా.. గత ప్రభుత్వ హయాంలో చక్రం తిప్పిన ఆ నలుగురు వ్యక్తులకు సంబంధించిన విషయాలు తెలిసినట్లు సమాచారం. దీంతో వెంటనే పోలీసులు శంకర్, భిక్షపతి, రమేశ్, శివకుమార్‌ను బుధవారం అదుపులోకి తీసుకుని విచారించినట్లు సమాచారం. గత బీఆర్ఎస్ హయాంలో పీడీఎస్ బియ్యం దందాలో పోలీసుల పాత్రపైనా విచారిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా పీడీఎస్ రేషన్ బియ్యం దందాలో పోలీసుల నుంచి ఎలాంటి సహకారాలు అందాయి అనే విషయంపై కూడా విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే నల్గొండ ఎస్పీ నేతృత్వంలో పోలీసులతో ఓ టీమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. దీని ద్వారా పూర్తి స్థాయిలో విచారణ జరపాలని చూస్తున్నారని సమాచారం. ఈ క్రమంలోనే కొందరి పేర్లు బయటకు వచ్చాయని.. వారి కాల్ డేటాను సైతం పోలీసులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

పోస్టులు పెట్టిన వారిని కూడా అరెస్టు చేస్తున్నారని కటితం మండిపడ్డారు. సోషల్‌మీడియాలో పోస్టులు పెడితే పీడీ యాక్ట్ పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. కొడంగల్ రైతులు కూడా రేవంత్ రెడ్డికి ఓటేశామని బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. పట్నం నరేందర్ రెడ్డి, లగచర్ల రైతులను అరెస్టు చేసి 35 రోజులైందని తెలిపారు. నాంపల్లి కోర్టులో లగచర్ల రైతులు, పట్నం నరేందర్ రెడ్డి కేసులపై వాదనలు ముగిశాయని చెప్పారు. మనకు అనుకూలంగా తీర్పు రాకుంటే హైకోర్టు, సుప్రీంకోర్టుకు కూడా వెళదామని స్పష్టం చేశారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగేవరకు సర్కార్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని తుక్కుతుక్కుగా ఓడించే సత్తా పట్నం నరేందర్ రెడ్డికి ఉందని కేటీఆర్ తెలిపారు. నరేందర్ రెడ్డి గుండె ధైర్యానికి సెల్యూట్ చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఏడాది కింద రాష్ట్రమంతటా తిరిగి దొంగ హామీలు ఇచ్చారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై చర్చకు ఎక్కడికైనా సిద్ధమని స్పష్టం చేశారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ ఎక్కడైనా పూర్తయ్యిందా అని ప్రశ్నించారు. దీనిపై చర్చకు వస్తారా అని సవాలు విసిరారు. ఒక్క ఊళ్లో అయినా వంద శాతం



రైతు రుణమాఫీ చేసినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలిపారు. ఏడాది కడుపు కట్టుకుంటే 49 కోట్లు మాఫీ చేస్తామని రేవంత్ బీరాలు పలికారని అన్నారు. కానీ ఇప్పటివరకు రైతుల ఖాతాలో 13 కోట్లకు మించి పడలేదని చెప్పారు. వానాకాలంలో రైతుభరోసాను ఎగ్గొట్టిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఇచ్చిన రూ.10వేల రైతుబంధు కూడా ఇవ్వడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ నుంచి మొదలుపెడితే కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించేందుకు ఏదైనా ఉపాయం ఉందా అని ప్రజలంతా అడుగుతున్నారని తెలిపారు. నీలి రంగు నక్కను ఎప్పుడు వదిలించుకుందామా అని తెలంగాణ సమాజం ఎదురుచూస్తోందని తెలిపారు. రోషం ఉన్నవాడైతే ప్రజల తిట్లకు రేవంత్ రెడ్డి ఎప్పుడో చచ్చిపోతుండే అని ఎద్దేవా చేశారు.

# సిరియాపై ట్రంప్‌తో నెతన్యాహు చర్చలు

**మొదటిపేజీ తరువాయి...**

మరోపక్క సిరియాలోని రెబెల్ గ్రూపు హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) గ్రూపుతో దౌత్య సంబంధాలు నెలకొల్పినట్లు బ్రిటన్ విదేశాంగ మంత్రి ప్రకటించారు. హెచ్‌టిఎస్‌తో సంబంధాలు పెట్టుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి కూడా శనివారం ప్రకటించారు. అలాగే సిరియన్లకు 63 మిలియన్ల డాలర్ల (50మిలియన్ల పౌండ్లు) సాయాన్ని అందచేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. దశాబ్ద కాలంగా సిరియాలో సాగిన అంతర్యుద్ధానికి ప్రజలు తీవ్రంగా బలయ్యారు. దేశ మౌలిక సదుపాయాల వ్యవస్థ కకావికలమైంది. పెద్ద సంఖ్యలో ప్రజలు నిర్వాసితులయ్యారు. చాలామంది దేశం విడిచి వెళ్ళిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో సిరియన్లకు ఎంతగానో అవసరమైన మానవతా సాయం కింద ఈ మొత్తాన్ని అందచేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. ప్రజల ఆహారం, వసతి, అత్యవసర ఆరోగ్య సంరక్షణతో సహా 10లక్షల మందికి పైగా ప్రజలకు తక్షణ సాయంగా 30మిలియన్ల పౌండ్లు అందుతుందని తెలిపింది. మరో 10మిలియన్ల పౌండ్లు పొరుగుదేశాల్లోని సిరియన్లకు సాయంగా లెబనాన్‌లోని ప్రపంచ ఆహార కార్యక్రమానికి అందచేయనున్నారు. మరో 10మిలియన్ల పౌండ్లు జోర్డాన్‌కు అందనుంది. గోలన్ హైట్స్ సరిహద్దులను విస్తరించాలని ఇజ్రాయిల్ భావిస్తోందని టర్కీ విమర్శించింది. ఇందుకోసం ఆదివారం ఒక ప్రణాళికను ఆమోదించారని, దాని ప్రకారం గోలన్ హైట్స్ నగరాల్లోని జనాభాను రెట్టింపు చేయాలని భావిస్తున్నారని పేర్కొంది. అదే గనుక జరిగితే బషర్ ప్రభుత్వ కూల్చివేత తర్వాత సిరియాలో సుస్థిరత నెలకొనడానికి తీసుకునే చర్యలకు ఎదురు దెబ్బ తగులుతుందని విమర్శించింది.

గత 24 గంటల్లో 69 మంది మృతి: గాజాపై ఇజ్రాయిల్ సైన్యం ఏడాదికిపైగా దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇప్పటికి 45వేల మందికి పైగా పాలస్తీనియన్లు మృతి చెందిన సంగతి తెలిసిందే. తాజాగా గత 24గంటల్లో 69 మంది మృతి చెందారని వైద్య వర్గాలు పేర్కొన్నాయి. గాజా స్ట్రిప్‌లో పాఠశాలల్లో తల దాచుకుంటున్న పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ సైన్యం నాలుగుసార్లు దాడులకు పాల్పడింది. ఇజ్రాయిల్ సైన్యం పాల్పడుతున్న ఈ క్రూరమైన దాడుల్ని ఇరాన్ విదేశీ మంత్రిత్వశాఖ తీవ్రంగా ఖండించింది. దాడుల్ని ఆపాలంటూ ఐక్యరాజ్యసమితి ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేస్తున్నా వాటిని బేఖాతరు చేస్తూ ముందుకు సాగడం, పైగా గాజాలో మారణహోమానికి అమెరికా మద్దతు ఇవ్వడం సిగ్గులేని చర్య అని ఇరాన్ అధికార ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి విమర్శించారు.

# విద్యార్థులు రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకోవాలి





**మొదటిపేజీ తరువాయి...**

**గుంటూరు యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపది ముర్మును ఒక ఆదర్శంగా విద్యార్థులు తీసుకోవాలని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఒక ఆదివాసి కుటుంబం నుంచి వచ్చి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అవడం ఆవిడ సాధించిన విజయమని పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన తొలి స్నాతకోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రపతికి శాలువ కప్పి సన్మానించారు. అలాగే తిరుమల శ్రీవారి మెమొంటోను బహుకరించారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు రాష్ట్రపతి పట్టాలు అందజేశారు. మెరిట్ సాధించిన నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు ఆయూష్, ప్రకాష్ రావు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ , సత్య కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కష్టపడితే ఈ ప్రపంచంలో సాధించలేనిది లేదనడానికి ద్రౌపది ముర్ము జీవితం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. దేశంలో ఏకు కూడా ఇలాంటి భూమి లేదని.. అమరావతి భారతదేశపు భవిష్యత్ సిటీ అని.. మంగళగిరి ఎయిమ్స్ భారతదేశంలోనే నంబర్ 1 అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 960 బెడ్లు ఉన్న ఆసుపత్రి... రూ. 1618 కోట్లు ఖర్చుతో సిద్ధమైన ఆసుపత్రి.. మంగళగిరి ఎయిమ్స్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. డాక్టర్లుగా ఎదగడానికి టెక్నికల్ నాలెడ్జ్ కూడా ఉండాలని డైరెక్టర్ మధవానంద కర్ అంటున్నారని, ఎయిమ్స్ మంగళగిరికి 10 ఎకరాలు ఇస్తామని, అవకాశం ఉంటే తనకు ఇక్కడ చదువుకోవాలని ఉందన్నారు. భవిష్యత్తులో ఎయిమ్స్ మంగళగిరికి ఎలాంటి మౌలిక సదుపాయాల లోటు ఉండనివ్వమని సీఎం స్పష్టం చేశారు. కొలనుకొండలో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలనుకుంటున్నామన్నారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్ టెక్‌గా మారిపోయిందని, డీప్ టెక్‌ను మెడికల్‌లో కూడా అమలు చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# శాసనసభలో హరీశ్ రావు, భట్టి లడాయి

**మొదటిపేజీ తరువాయి...**



**హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** శాసనసభలో రాష్ట్ర అప్పులు, ఎఫ్ ఆర్ ఎం బి రుణ పరిమితిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిఆర్ఎస్ మాజీ ఆర్థిక మంత్రి మధ్య వాడీవేడి చర్చ సాగింది.. ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకున్నారు. నేడు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అప్పుల వివరాలను సభలో ప్రకటించారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని వెల్లడించారు.

ఇప్పటికే రూ.1లక్ష 27 వేల కోట్ల అప్పు: దీనికి అడ్డు తగిలిన హరీశ్ రావు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనలోనే రూ.1.27 వేల కోట్ల అప్పు చేసిందని ఫైర్ అయ్యారు. ఈ లెక్కన రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం రూ.6.36 వేల కోట్ల అప్పు చేయబోతోందని అన్నారు. అప్పులపై ప్రభుత్వ పెద్దలు నోటికొచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది పూర్తిగా అవాస్తవని ఈ విషయంలో తాను ఛాలెంజ్ చేస్తానని హరీశ్ రావు సవాల్ విసిరారు.ప్రస్తుతం రాష్ట్రానికి రూ.4.47 లక్షల కోట్ల అప్పు ఉంటే.. రూ.7 లక్షల కోట్ల అప్పు ఉన్నట్టుగా చెబుతున్నారని మండిపడ్డారు. అందుకే తాము రాష్ట్ర అప్పులపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామని స్పష్టం చేశారు. అయితే, తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్లపై ఈ సమావేశాల్లోనే చర్చ పెట్టాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయినా మార్పు రాలేదు అయితే, ఆ వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయాక కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఏ మాత్రం మార్పు రాలేదని.. సభలు వాస్తవాలు మాట్లాడాలని కౌంటర్ ఇచ్చారు. అప్పుల పూర్తి లెక్కలను తాము స్పష్టంగా వివరించి చెప్పామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని ఫైర్ అయ్యారు. పైగా చేసిన అప్పులను దాచేసి.. తిరిగి తమపైనే నిందలు వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన అప్పులు దాచడమే కాకుండా.. తిరిగి తమపైకి మాటల దాడికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. భట్టి చేసిందంతా చేసి తమపైనే ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారని ధ్వజమెత్తారు. సభను బీఆర్ఎస్ పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇంకెన్నాళ్లు ప్రజలను ఏమార్చుతారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీలో చర్చ జరగాలనే తాము శ్వేతపత్రం విడుదల చేశామని అన్నారు. రాష్ట్ర అప్పులపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అప్పులపై సభలో చర్చకు భట్టి చేసిన సవాలును తాము స్వీకరిస్తున్నామని.. చర్చకు సిద్ధమని హరీశ్ రావు ప్రకటించారు. సభాపతి అన్న గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు భట్టి. బీఏసీలో సమావేశం నుంచి వాకౌట్ చేయాల్సిన అవసరం ఏముందని హరీశ్ రావును ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారం పోయాక బీఆర్ఎస్ పార్టీకి మతిపోయిందని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. గడిచిన పదేళ్లలో బీఏసీ సమావేశం ఎలా నిర్వహించారో మర్చిపోయారా అంటూ చురకలంటించారు.

# లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

**మొదటిపేజీ తరువాయి...**

కాగా, జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు 32 రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వగా, 15 పార్టీలు వ్యతిరేకించినట్టు ఇప్పటికే రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రకటించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. అసలు జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న చర్చ పెద్దయెత్తున జరుగుతున్నది. జమిలి ఎన్నికలకు అపాయింటెడ్ తేదీగా లోక్‌సభ తొలిసారి సమావేశమైన రోజును గుర్తించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన ఈ లోక్‌సభ తొలి సమావేశం గత జూన్ 24న జరిగింది. అంటే లోక్‌సభ కాలపరిమితి తీరిపోయే నాటికి అంటే జూన్ 24, 2029లోపు జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని విశ్లేషిస్తే, 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎన్డీయే కూటమిలో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు కూడా జమిలి ఎన్నికలు 2029లోనే అంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. అలాగే, తన పూర్తి పదవీకాలాన్ని వదులుకోవడానికి ప్రధాని మోదీ సిద్ధంగా లేరని, ఈ క్రమంలో 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని మరికొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, 2027లో, 2028లో కూడా జమిలి ఎన్నికల నిర్వహణను కొట్టిపారేయలేమని, బిల్లు చట్టంగా మారాక, ఇది అంత కష్టతరమైన పనేమీకాదని మరికొందరు వాదిస్తున్నారు. ఇదిలాఉండగా.. సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత సమావేశమయ్యే తొలి లోక్‌సభ సమావేశంలో జమిలి బిల్లును రాష్ట్రపతి నోటిఫై చేయాలని, ఆ రోజును అపాయింటెడ్ డేగా తీసుకొంటే.. ఆ తర్వాత ఐదేండ్లకు జమిలి ఎన్నికలు నిర్వహిస్తారన్న వాదనను కూడా కొందరు తెరమీదకు తీసుకొస్తున్నారు. ఇదేజరిగితే, జమిలి ఎన్నికలు 2034లోనే జరుగొచ్చని ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు.

## వేములవాడలో ఏనుగుల రాకేశ్‌రెడ్డి శాంతిహోమం

**సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించడంతో, ఇదే అంశంపై మెజారిటీ ప్రజల విశ్వాసాలను కాపాడటం కోసం, రాజన్న కోడెల విశిష్ఠత కాపాడటం కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో మంగళవారం వేములవాడలో స్థానిక నాయకులతో కలిసి శాంతి హోమం జరిపించినట్లు ఏనుగుల రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. పరమ శివుడు, ఆదిదేవుడు, రుద్రేశ్వరుడు వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించిన పాపానికి, పాప ప్రక్షాళన కోసం, ప్రాయశ్చిత్తం కోసం ఓరుగల్లు ప్రజల తరుపున, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రాజన్న భక్తుల తరుపున, కోట్లాది హిందువుల పక్షాన కేటీఆర్ సూచనలతో వేములవాడలో శాంతి హోమం నిర్వహించినట్లు రాకేశ్ రెడ్డి తెలిపారు. రాజు తప్పు చేసినా, మంత్రి తప్పు చేసినా ఆ ప్రభావం రాజ్యం మీద, ప్రజల మీద కూడా ఉంటుంది. కాబట్టి, ఆ ప్రభావం నుండి రక్షించుకోవడమే మా ఉద్దేశ్యం అని రాకేశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఓరుగల్లు ఒక గొప్ప శైవ క్షేత్రం. అడుగడుగునా శివాలయాలలో విలసిల్లుతున్న గడ్డ, సుమారు 400 ఏళ్లపాటు ఓరుగల్లు రాజధాని కేంద్రంగా పాలన చేసిన కాకతీయులు గొప్ప శివ భక్తులు. అలాంటి, ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రజా విశ్వాసాలకు విరుద్ధంగా స్వయంగా తన సిఫారసుతో రాజన్న కోడెలను కోతకు పంపి ప్రజల నమ్మకాలను, మనోభావాలను హత్య చేసింది మంత్రి కొండా సురేఖ. కాబట్టి, అంతటి అపచారానికి ప్రాయశ్చిత్తంగా, ఓరుగల్లు బిడ్డగా, శివ భక్తుడిగా ఆ పరమ శివుడికి శాంతి కలిగించడం కోసం శాంతి హోమం నిర్వహించి, కోడెను చెల్లించడం జరిగిందని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు.

తప్పదని చెప్పకనే చెప్పారాయన. మరోవైపు, తనను ఎప్పుడు అరెస్టు చేస్తారా అని ఎదురుచూస్తున్నట్టుగా ఉంది కేటీఆర్ స్పందన. అరెస్టు చేసుకుంటే చేసుకోండి.. జైల్లో యోగా చేసుకుంటా.. తర్వాత వచ్చి పాదయాత్ర చేసుకుంటా అని. ఈ మధ్య కాలంలో జైలుకు వెళ్లిన వారంతా సీఎంలు అవుతున్నారనే సెంటిమెంట్ తనకు కూడా పని చేస్తుందని కేటీఆర్ అనుకుంటున్నారేమో తెలియదు. కానీ, ఆయన అరెస్టుకు దారితీస్తున్న ఫార్ములా ఈ-రేస్ కు సంబంధించిన కేసుతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాడుతుండగా అదే స్థాయిలో అధికార పార్టీ వైపు నుంచి రీసౌండ్ వస్తోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరుపుతామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ సర్కార్.. ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ఇప్పటికే చాలా విషయాలపై ఏసీబీ విచారణ జరుగుతోంది. ఇందులో ఒకటిగా హైదరాబాద్ ఫార్ములా ఈరేసు కూడా ఒకటి. ఈ వ్యవహారం ఇప్పుడు కేటీఆర్ మెడకు చుట్టుకుంది. ఫార్ములా ఈ కార్ల రేస్ కేసులో కేటీఆర్ ను విచారించేందుకు సర్వం సిద్ధమైంది. ఆయనను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఏసీబీకి అనుమతిస్తూ గవర్నర్ ఇచ్చిన లేఖపై సోమవారం కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. సీఎం రేవంత్ ఈ సమావేశంలో ఎంక్వైరీపై నిర్ణయం తీసుకు న్నారు. ఆ వెంటనే సీఎస్ శాంతికుమారి.. గవర్నర్ నుంచి వచ్చిన పర్మిషన్ లెటర్ ను ఏసీబీకి అందజేశారు. దీంతో ఒకటి, రెండు రోజుల్లోనే కేటీఆర్?ను ఏసీబీ విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో కేటీఆర్ పాత్రపై పక్కా ఆధారాలను సేకరించిన ఏసీబీ.. ఆయనను ఎంక్వైరీకి పిలవా లని ఇప్పటికే భావించింది. కానీ, కేటీఆర్ ఎమ్మెల్యే కావడంతో విచారణకు అనుమతించాలని ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరింది. న్యాయ సలహా తీసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు ఇటీవలే అనుమతి ఇచ్చారు. తాజాగా అనుమతి లేఖ కూడా అందడంతో కేటీఆర్ ను ఎంక్వైరీకి పిలిచేందుకు ఏసీబీ ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇప్పటికే ఆయన పాత్రకు సంబంధించిన ఆధారాలను సేకరించిన ఏసీబీ అధికారులు.. విచారణ సందర్భంగానే అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన సీజన్ 9 ఫార్ములా ఈ కార్ల రేస్తో పాటు నిర్వహించాలని భావించిన సీజన్ 10 ఫార్ములా ఈ-రేస్ కు నాటి రాష్ట్ర కేబినెట్ తో పాటు నాటి సీఎం ఆమోదం లేదు. సీజన్ 9 నిర్వహణకు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం హెచ్ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. స్టాల్స్, ప్రచారం, సీటింగ్, వీధిదీపాల లాంటి వాటికోసం 'నెక్స్ జెన్ గ్రీన్ కో' అనే ప్రైవేటు సంస్థ రూ.150 కోట్లు ఖర్చు చేసింది. ఇంకో రూ.30 కోట్లను 'హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్' ఖర్చు పెట్టింది. సీజన్? 9లో నాటి రాష్ట్ర ప్రభుత్వం, గ్రీన్ కో (నెక్స్ జెన్), ఫార్ములా ఈ (ఎఫ్ఈఓ) ఉన్నాయి. ఈ సీజన్ లో నాటి రాష్ట్ర ప్రభుత్వం/ హెచ్ఎండీఏ కేవలం ఫెసిలిటేటర్ గానే ఉంది. ఫెసిలిటేటర్ గా ఉన్న ప్రభుత్వ పాత్ర.. కేవలం ఏర్పాట్లకు సహకరించడం మాత్రమే! లాభనష్టాలతో సర్కారుకు ఎలాంటి సంబంధం లేదు. ఫార్ములా ఈ-రేస్ ను ప్రమోట్ చేసిన గ్రీన్ కోకు సీజన్ 9లో చాలా నష్టం వచ్చింది. దీంతో ప్రైవేట్ ప్రమోటర్ గా ఉన్న గ్రీన్ కోను సీజన్ 10 నుంచి తప్పించి ఫార్ములా ఈ(ఎఫ్ఈఓ)తో ఒప్పందం చేసుకున్నారు. ఇక సీజన్ 10కు సంబంధించి ఫార్ములా -ఈ రేస్ అగ్రిమెంట్ కు ముందే అదీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో అక్టోబర్ 2023న రూ.55 కోట్లు హెచ్ఎండీఏ చెల్లించింది. అది కూడా విదేశాల్లో ఉన్న కంపెనీకి ఆర్బీఐతో పాటు ఇతరత్రా ఎలాంటి పర్మిషన్లు లేకుండానే చెల్లింపులు చేశారు. ఏదైనా ప్రైవేట్ ఏజెన్సీ లేదా కంపెనీలతో ఇలాంటి ఈవెంట్లు నిర్వహించేముందు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాలి. కానీ, సీజన్? 10 విషయంలో ఒప్పందం కంటే ముందే ఫండ్స్ చెల్లించే శారు. నిధులు పంపిన 18 రోజులకు అదీ ఎన్నికల కోడ్ సమయంలో ఒప్పందం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి పర్మిషన్లు తీసుకోలేదు. ఈ ఒప్పందం వల్ల హెచ్ఎం డీఏ(రాష్ట్ర ప్రభుత్వం) పై రూ.200 కోట్ల భారం పడింది. న్యాయ వివాదాలు వస్తే లండన్ కోర్టులో తేల్చుకోవాలనే నిబంధన ఉంది. ఎఫ్ఈఓ (ఫార్ములా-ఈ) వ్యక్తులెవరూ సెక్రెటేరియట్ కు రాలేదు. ముఖాముఖి చర్చలు కూడా జరగలేదు. చర్చలన్నీ ఈ-మెయిల్ ద్వారానే జరిగాయి. దీంతో విదేశీ కంపెనీకి వెళ్లిన ప్రభుత్వ సొమ్ము రూ.55 కోట్లను అప్పటి స్పెషల్ సీఎస్ అర్వింద్ కుమార్ చెల్లిం చాలంటూ ప్రస్తుత ప్రభుత్వం ఆయనకు నోటీసులు పంపింది. కాగా, ఈ విషయంలో తన పాత్ర ఏమీ లేదని.. అప్పటి మంత్రి కేటీఆర్ చెప్తేనే చేశానని అర్వింద్ కుమార్ సమాధానం ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారంలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఎంక్వైరీ కోసం ఏసీబీకి ఆదేశించింది.మరోవైపు, ఈ కేసు వ్యవహారంపై కేటీఆర్ పలుమార్లు స్పందించిన విషయం తెలిసిందే. ఈ-రేస్కు కోసం ప్రభుత్వం తరపున చేసిన ఖర్చు కేవలం రూ. 40 కోట్లు మాత్రమే అని? కానీ హైదరాబాద్కు వచ్చిన ప్రయోజనం రూ. 700 కోట్లు అని క్లారిటీ ఇచ్చారు. ఇదే విషయాన్ని నీల్సన్ అనే సంస్థ కూడా చెప్పిందని గుర్తు చేశారు. ఫార్ములా ఈ-రేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా దాదాపు రూ. 2,500 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ-రేస్ను ప్రభుత్వం తరపున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను పెంచేందుకు రూ. 55 కోట్లు ఖర్చు చేశామని కూడా చెప్పుకొచ్చారు. ఇందులో అరవింద్ కుమార్ తప్పు ఏం లేదని నేను ఈ మొత్తానికి బాధ్యత తీసుకుంటానని కూడా స్పష్టం చేశారు. పురపాలక శాఖలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పురపాలక శాఖలో ఇంటర్నల్గా డబ్బు అడ్జస్ట్మెంట్ చేసుకోవచ్చని దీనికి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదన్నారకు. హెచ్ఎండీఏ స్వతంత్ర బోర్డు అన్న కేటీఆర్ ఈ-రేస్ కారణంగా 49 దేశాల్లో హైదరాబాద్ పేరు తెలిసేలా చేశామన్నారు. ఈ కేసులో ఎలాంటి విచారణకైనా సిద్ధమేనంటూ కామెంట్స్ కూడా చేశారు. ఏదేమైనా ఇవాలో రేపో ..ఎప్పుడైనా కానీ కేటీఆర్ అరెస్టు మాత్రం తప్పదని అర్థమవుతోంది.



( పెండ్యాల రామ్ కుమార్, మంథని ) అంతర్జాతీయ వలసదారుల దినోత్సవాన్ని డిసెంబర్ 18 ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. వలసదారుల రక్షణ చట్టాలు మరియు హక్కుల గురించి అవగాహన పెంచడం అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. 1997 నాటికి కొన్ని ఆసియా వలస సంస్థలు డిసెంబర్ 18 ను వలసదారుల హక్కులు, రక్షణ మరియు గౌరవాన్ని గుర్తించే రోజుగా గుర్తించాయి. 2000 డిసెంబర్ 4 న యుఎన్ జనరల్ అసెంబ్లీ ప్రపంచ వ్యాప్తంగా అంతర్గత మరియు అంతర్జాతీయంగా వలస వెళ్తున్న పౌరులందరి కోసం డిసెంబర్ 18 ను అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా ప్రకటించింది. డిసెంబర్ 18నే ఎందుకు..ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పెరుగుతున్న వలసలను పరిగణనలోకి తీసుకున్న ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ 1990 డిసెంబర్ 18న జరిగిన సమావేశంలో వలసకార్మికులు, వారి కుటుంబ సభ్యుల హక్కుల రక్షణ కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అందువల్ల డిసెంబర్ 18న అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా జరుపుకుంటాము.

## సర్వే చేసి దారి ఇప్పించాలి



**పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మండల కేంద్రంలోని రేవులకుంట చెరువు ప్రాంతంలో వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులకు దారి ఇప్పించాలని అదే గ్రామానికి చెందిన తాటికొండ రమేష్, తాటికొండ కృష్ణమా చారి, తాటికొండ వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవులకుంటకు వెళ్ళే దారి ఆక్రమణకు గురైందని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. దారి విషయంపై ఓదెల తహసీల్దారుకు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. దారి ఆక్రమణ వల్ల రైతులు పంటపొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. సర్వేయర్ ద్వారా సర్వే నిర్వహించి సర్వే నెంబరు 943 లో భూములకు వెళ్ళడానికి దారి ఇప్పించాలని కలెక్టరును కోరారు.

## లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి



**చొప్పదండి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు కొడిమ్యాల బీఆర్ఎస్ పార్టీ మండ పక్షాన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ లగచర్ల రైతులపై కాంగ్రేస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్ళలో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానవీయ అణిచివేత విధానాలను నిరసిస్తూ లగచర్ల రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, యువజన విభాగం మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు సల్మాన్, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం,పార్టీ ఉపాధ్యక్షులు పర్లపల్లి ప్రభుదాస్, మాజీ ఉప సర్పంచ్ లు, అబ్దుల్ శుకూర్, బైరివెంకటి,యువ నాయకులు రాచకొండ చంద్రమోహన్,రామంచ లక్ష్మణ్, కంచర్ల మనోజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భరత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లాకు చెందిన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశాన్ని మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజా కళా నాయకుడు రామంచ భరత్ మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలు వర్గీకరణకు మద్దతు తెలిపాయన్నారు. ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వ్యతిరేకంగా ఉందని అన్నారు. అన్ని ఉద్యమాల్లో, రాజకీయ పార్టీల గెలుపు ఓట ములలో మాదిగ కళాకారుల పాత్ర ఉందని అన్నారు. ఎన్నో మంచి చెడులలో, ఎందరికో డప్పు కొట్టి పాట పాడామని, ఇప్పుడు మొట్ట మొదటిసారిగా తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామ న్నారు. ఈనెల 27 నుంచి జనవరి 27 వరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించను న్నారని తెలిపారు. ఎమ్మెస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాట్లాడుతూ ఈ కవాతు

ఏకులాల కళానాయకులు అంతా విధిగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుండా థామస్, మహా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, ఏంఎస్ పీ జిల్లా అధ్యక్షులు మంథని చందు, రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, వడ్డేపల్లి బాలన్న డప్పు కళాబృందాల పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, మడిపల్లి దశరథం, జిల్లా ప్రధాన కార్యదర్శి,కన్నూరి అంజు ప్రజా గాయకుడు, ఏట రవన్న ప్రజా గాయకుడు, గాజుల రమేష్ గోదావరి కళా సంఘాల జాయింట్ సెక్రెటరీ, అగ్గిమల్ల కొమురయ్య డప్పు కళా సంఘాల నాయకులు, ప్రజా గాయకులు, తూండ్ల రాజన్న, సిరిసిల్ల శంకర్ మాదిగ, బర్ల తిరుపతి, వడ్లకొండ రవి వర్మ, కొండ్ర సునీత, ఏట మమత, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పొట్ల రమేష్, మామిడి విష్ణు, అక్కపాక మహేష్, ఏట సంపత్ మాదిగ, డప్పు కళాకారుడు గడ్డం రామచంద్రం, దూడపాక సతీష్, ఆది జాంబవుని డప్పు కళాబృందం నాయకులు , చిలుముల వెంకటస్వామి ఆది జాంబవం తుని డప్పు కళాబృందం అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# జమిలి బిల్లుకు టీడీపీ మద్దతు



**ఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** జమిలి బిల్లుకు మంగళవారం పార్లమెంట్ సమావేశాల్లో తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపింది. జమిలీ బిల్లుకు మద్దుతు ఇస్తున్నట్లు లోక్సభలో తెలిపారు. జమిలి బిల్లును తదుపరి చర్చకు తీసుకోవడంపై ఇవాళ లోక్సభలో ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. కొత్త పార్లమెంట్ భవనంలో తొలిసారి ఓటింగ్ జరుగుతుంది. లోక్సభలో పూర్తి ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్ ప్రక్రియ జరుగుతుంది. ఓటింగ్ విధానాన్ని సభ్యులకు లోక్సభ సెక్రటరీ జనరల్ వివరించారు. టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బిల్లు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తూ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మార్పునకు సీఎం చంద్రబాబు ఎప్పుడు ముందుంటారని తెలిపారు. జమిలీ ఎన్నికల వల్ల ఎన్నికల ఖర్చు తగ్గుతుందన్నారు. మీడియా రిపోర్టులు ఆధారంగా జనరల్ ఎన్నికలకు రూ. 6 వేల కోట్లు ఖర్చు అయ్యిందని వివరించారు. జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల ఓటింగ్ శాతం ( 7శాతం) పెరుగుతుందని అన్నారు. జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల ఎన్నికల కమిషన్ ఖర్చు, రాజకీయ పార్టీల ఖర్చు తగ్గుతుందని పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు పెట్టడం మంచిదేనని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అయితే జమిలి ఎన్నికలకు ఇంకా సమయం ఉందని పేర్కొన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా చెబితే ఆ విధంగా నడుచుకుంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల కోసం పార్లమెంట్లో చట్టం చేయబోతోందని, దానిని అందరూ ఆమోదించాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లుకు టీడీపీ పార్టీ మద్దతిస్తుందని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. అభివృద్ధికి అనుకూల బిల్లు కాబట్టి మద్దతిస్తున్నామన్నారు. దేశంలో సుపరిపాలనకు ఈ బిల్లు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. అభివృద్ధి, సుపరిపాలనపై చర్చ జరిగినప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# వచ్చే ఏడాది బీజేపీకి కొత్త అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** కొత్త ఏడాదిలో భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను మొదలు పెట్టినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఈ ఎంపిక ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరికల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నాయి. పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. సగానికి పైగా రాష్ట్ర యూనిట్లలో పోలింగ్ ప్రక్రియ జనవరి మధ్య నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారింలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు. బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు? : మరోవైపు తదుపరి పార్టీ అధ్యక్షుడు ఎవరన్న దానిపై జోరుగా చర్చ నడుస్తున్నది. కేంద్ర మంత్రులుగా పనిచేస్తున్న వారిలోనే ఒకరికి జాతీయాధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తారా..? లేక కొత్త వారిని తీసుకుంటారా..? అనే విషయంపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రేసులో పలువురి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర మాజీ మంత్రి, బీజేపీ జనరల్ సెక్రటరీ వినోద్ తావ్డే పేరు రేసులో ప్రధానంగా వినిస్తున్నది. బీఎల్ సంతోష్ తర్వాత పార్టీ జనరల్ సెక్రటరీల్లో అత్యంత ప్రభావవంతమైన నేతగా తావ్డేకు పేరున్నది. అలాగే తెలంగాణకు చెందిన కే లక్ష్మణ్ కూడా రేసులో ఉన్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ ఓబీసీ మోర్చా చీఫ్గా వ్యవహరిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నది. రేసులో సునీల్ బన్సల్ పేరు కూడా వినిపిస్తున్నది. ఆయన తెలంగాణ, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల ఇన్చార్జిగా ఉన్నారు. ఎంపీ ఓం మాథుర్ కూడా అధ్యక్ష రేసులో ఉన్నారు. మరోవైపు, పార్టీ తొలి మహిళా అధ్యక్షురాలిగా కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ నియమితులయ్యే అవకాశమున్నట్టు వార్తలు వస్తున్నాయి.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన డిఎల్పిఓ సతీష్ కుమార్




**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** మంథని మండలంలోని సిరిపురం, దుబ్బపల్లి, మల్లేపల్లి గ్రామలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి సర్వే పనితీరును పరిశీలించారు. రోజుకి 40 ఇండ్లు తగ్గకుండా సర్వే చెయ్యాలని అధికారులకు సూచించారు, అలాగే సర్వే జరుగుతున్నా క్రమంలోనే 100 శాతం ఇంటి పన్నులు వసూలు చెయ్యాలని ఆదేశించారు. వారి వెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాత్రాజుపల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ




**వేములవాడ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** వేములవాడ మండలం శాత్రాజుపల్లిలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వేములవాడ మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాత్రాజుపల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఎమ్మార్పీఎస్ గ్రామధ్యక్షులుగా బండ మహేందర్,ఉపాధ్యక్షులుగా మొక్కనపల్లి అశోక్,ప్రధాన కార్యదర్శిగా కొల్లూరు అమర్ ను కార్యవర్గ సభ్యులుగా గుడిసె శ్రవణ్,ప్రవీణ్ ,ప్రేమ్,చందులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భం గా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఏబీసీడీ వర్గీకర్ణ కోసం ముందుండి పోరాడుతామని భవిష్యత్తులో ఎలాంటి కార్యాక్రమాలకు పిలుపునిచ్చిన సంఘాటీతంగా ముందుకు వస్తామని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడిసె మనోజ్,మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు పడిగేల బాబు, ప్రధాన కార్యదర్శి దోమకొండ మహేందర్ ఆర్గనైసింగ్ సెక్రటరీ జింక శేఖర్, మాజీ అధ్యక్షులు గుడిసె అనిల్,మెట్ట దేవనంద్,కార్యదర్శి గుడిసె ప్రవీణ్, గుడిసె పురుషోత్తం,నరసయ్యా, తిరుపతి, లింగయ్యా దాసరి రమేష్ తోపాటు మాదిగ కులబాంధావులు పాల్గొన్నారు.

తిరుమల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో కల్తీ నెయ్యి వినియోగించినట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు స్పీడ్‌గా జరుగుతోంది. సీబీఐ నేతృత్వంలోని సిట్ బృందం ప్రాథమిక నివేదికను సుప్రీంకోర్టు బెంచ్‌కు సమర్పించినట్లు సమాచారం. ఆన్‌లైన్‌లో ద్వారా రిపోర్టును అందజేసినట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు సేకరించిన ఆధారాలు, దర్యాప్తు వివరాలు అందులో పొందుపరిచినట్టు తెలుస్తోంది. రిపోర్టు సమర్పించడానికి ముందు తిరుపతిలో మూడు రోజులు మకాం వేసింది సిట్ బృందం. తిరుమల లడ్డులో జంతు కొవ్వు కలిపారని సాక్షాత్ సీఎం చంద్రబాబు సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపే చర్యలు జరిగాయి అన్నది చంద్రబాబు నుంచి వచ్చిన ఆరోపణ. దీనిపై వైసీపీ అప్రమత్తం అయ్యింది. వెంటనే న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సిబిఐ నేతృత్వంలోని అత్యున్నత సిట్ బృందం దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని కోర్టులో వాదనలు వినిపించింది. దీనిపై స్పందించిన న్యాయస్థానం సిబిఐ నేతృత్వంలో రాష్ట్ర పోలీస్ అధికారులను సైతం భాగస్వామ్యం కల్పించింది. ఐదుగురితో సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఇప్పుడు అదే సిట్ బృందం లడ్డు కల్తీపై విచారణ చేపడుతోంది. తిరుపతిలోని తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సిట్ విచారణను వేగవంతం చేసింది. సిబిఐ జెడి నేతృత్వంలోని ఏర్పాటైన షిట్ లడ్డు తయారీ చేసే పోటును సైతం పరిశీలించింది. తిరుమలకు నెయ్యి టెండర్లు,

అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. నెయ్యి సరఫరా లో మధ్యలో కొన్ని కంపెనీల జోక్యాన్ని సైతం గుర్తించగలిగింది సిట్ బృందం. అదే సమయంలో నెయ్యి శాంపిల్స్ ను ల్యాబ్ లకు పంపించింది. అటు ప్రాథమిక విచారణ పూర్తికాగా.. అందుకు సంబంధించి నివేదికను తయారుచేసి సిట్ అధికారులు ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేసినట్లు సమాచారం. మొత్తానికైతే లడ్డు కల్తీ విచారణ దాదాపు తుది అంకానికి చేరుకుంది. నెయ్యి కల్తీ ఎక్కడ జరిగింది అనేదానిపై సమగ్రంగా నివేదించారట. సిట్ టీమ్‌లోని అధికారులు సర్వశ్రేష్ట త్రిపాఠీ, వీరేశ్ ప్రభు, మురళీ రాంబా, డాక్టర్ సత్యేన్ కుమార్‌లు శుక్రవారం తిరుపతిలోని సిట్ ఆఫీసుకు వచ్చారు. దర్యాప్తు నివేదిక సమీక్షించిన తర్వాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీబీఐ డైరెక్టర్‌కు వివరాలు తెలిపారు. అంతకుముందు మధ్యాహ్నం తర్వాత టీటీడీ ఈవో శ్యామలరావును కలిసింది సిట్ టీమ్. దర్యాప్తుకు కావాల్సిన సమాచారానికి స్టేట్మెంట్ రూపంలో తీసుకుంది. అందులో కీలకమైన ఏఆర్ డెయిరీ కల్తీ నెయ్యిని సరఫరా చేసినట్టు ఎలా నిర్థారించారు? లడ్డూ నమూనాలు ఎన్డీడీబీకి పంపిన విషయం, ఆ తర్వాత నివేదికలోని అంశాలు తీసుకున్నారు. దీని తర్వాత మరొక ల్యాబ్ లో పరీక్షలు చేయించారా? లేదా వంటి సమాచారాన్ని టీటీడీ నుంచి తీసుకుంది. ముఖ్యంగా డెయిరీల నుంచి నెయ్యి కొనుగోలుకు సంబంధించి గతంలో ఎలాంటి ప్రమాణాలు పాటించారు? ప్రస్తుతం ఎలా ఉంది? మొత్తానికి ప్రాథమికంగా అయితే నివేదికను సిట్ ద్వారా సీబీఐ.. న్యాయస్థానానికి అందజేసింది.

సమాజంలో పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి అని వారు అందించిన సేవలను స్ఫూర్తిని అధికారులుగా మేము గుర్తిరిగి సమర్థవంతంగా పనిచేయుటకు వారి అనుభవం మరువజాలమని అన్నారు . రిటైర్డ్ ఉద్యోగులు వివిధ రంగాలలో వారు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని అన్నారు . పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జాప్యం లేకుండా పరిష్కారం చేస్తామని అన్నారు . వారి సూచనలను , సలహాలను తీసుకుంటామని వారి ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని మీరు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక అమలు చేస్తామని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లాలోని సీనియర్ మోస్ట్ పెన్షనర్లను సన్మానించారు . ఈ సన్మానంలో సత్తుపల్లి , పెనుబల్లి , కల్లూరు , వైరా , తల్లాడ , ఏన్కూరు , మధిర , నేలకొండపల్లి , కూసుమంచి , ఖమ్మం నగరంలోని 30 మంది పెన్షనర్లను సన్మానించారు . రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా ఉద్యోగ విరమణ చేసి పది నెలలు అయినా వారికి రావలసిన గ్రాట్యూటీ కమ్యూనికేషన్ లీవెన్ క్యాష్మెంట్ జిపిఎఫ్ తదితర ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ పెనిషనర్లను తీవ్ర ఆవేదనలకు గురి చేస్తున్నదని అన్నారు . నేడు పెన్షనర్స్ డే అందుకు ముఖ్య కారణం రిటైర్డ్ ఉద్యోగి నకార కేంద్ర ప్రభుత్వంలో పెన్షన్ వివక్షనకు గురై సుప్రీంకోర్టు ద్వారా పెన్షన్ హక్కుగా సాధించిన దినానికి గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 పెన్షనర్స్ డే గా పెన్షనర్ల హక్కుల పరిరక్షణ దినంగా నిర్వహిస్తున్నామని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రజలకు అనేక రాయితీలు కల్పిస్తామని ఎన్నికల వాగ్దానం చేసి వాటిని అమలు చేయకుండా జాప్యం చేస్తూ ఉద్యోగ పెన్షనర్లను తీవ్ర వేదనలకు గురి చేస్తున్నారని అన్నారు . పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని రెండు లక్షల పెన్షనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆందోళనకు సిద్ధమవుతుందని ఈ ఆందోళనలో పెన్షనర్స్ మిత్రులంతా పాల్గొనాలని తెలిపారు . కరువు బత్యం పేరు రివిజన్ కమిటీ ప్రయోజనాలు కల్పించకుండా ఉద్యోగ విరమణ చెందిన నాడీ అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని తెలిపి నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న తీరుపట్ల పెన్షనర్లు తీవ్ర ఆవేదనతో ఉన్నారని అన్నారు . ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ప్రయోజనాలు కల్పించకపోగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ పెన్షనర్లకు ఇబ్బందులు కలిగే చర్యలను చేయటం దురదృష్టకరమని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అదే రకంగా రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను అందించి ఆ సేవలను కార్పొరేట్ దవాఖానాలలో అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు . జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ వి ఎస్ నర్సింహం మాట్లాడుతూ పెన్షనర్ల ప్రయోజనాలు ఎటువంటి జాప్యం లేకుండా ప్రతి నెల మొదటి తారీకునే పెన్షన్లు విడుదల చేస్తున్నామని వారికి రావలసిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే వాటి విడుదలకు చర్యలు తీసుకుంటామని పెన్షనర్లకు అండగా ఉంటామని తెలిపారు . సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ , జిల్లా ఆరోగ్య అధికారి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు . రిటైర్డ్ ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు తాళ్లూరి వేణు , టి.జనార్దన్ , సాంబశివరావు , దుర్గాదేవి , రఘుపతి రెడ్డి , కాజా ముయుద్దీన్ , ఎస్.పూర్ణచందర్రావు , సి.బాబురావు , టి.జగన్మోహన్రావు , ఎం.సత్యనారాయణ , ఎన్.కృష్ణమోహన్ , వి.బాబురావు , ఆర్.వెంకటనారాయణ , రమేష్ , రాధాకృష్ణ , హనుమంతరావు , కృష్ణమూర్తి , ఆదినారాయణ , బసవరావు , బాబురావు , ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు . కూతురు కృష్ణమూర్తి , గణపతి రాజు , సత్యానందం తదితరులు పాడిన పాటలు సబికులను ఆనందింప చేశారు . సన్మాన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారులను సన్మానించారు . ఈ సదస్సులు జిల్లాలోని 1000 మంది పెన్షనర్లు పాల్గొన్నారు .

# కడపలో 15 మంది కార్పొరేటర్లు జంప్




కడప, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు గట్టి షాక్ ఇస్తున్నారు సొంత పార్టీ నేతలు. ఇప్పటికే పార్టీ ఓటమితో తీవ్ర నైరాశ్యంలో ఉన్న ఆయనకు సొంత పార్టీ నేతల నుంచి ఊహించని దెబ్బ ఎదురవుతోంది. పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పి సైకిలెక్కుతున్నారు. ఇప్పటికే ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పలువురు వలస బాట పట్టారు. ఇప్పుడు కడప కార్పొరేషన్లోనే 15 మంది కార్పొరేటర్లు జగన్ మోహన్ రెడ్డి గుడ్ బై చెప్పి?సైకిల్ పార్టీ ఎక్కేందుకు సిద్ధమవ్వడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కడప కార్పొరేషన్లో 50 మంది కార్పొరేటర్లు ఉండగా.. 48 మంది వైసీపీ వాళ్లే.. ఇండిపెండెంట్ కూడా వైసీపీలో కలిసిపోయారు. ఒకరు టీడీపీ, ఒకరు ఇండిపెండెంట్ గా ఉన్నారు. అయితే 6 నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందే పలువురు కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపారు. కడప ఎమ్మెల్యేగా టీడీపీ నుంచి మాధవి గెలిచారు. తర్వాత పలువురు కార్పొరేటర్లు టీడీపీలోకి వస్తామని చెప్పినప్పటికి ఎమ్మెల్యే మాధవి, ఆమె భర్త శ్రీనివాసరెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. కడప వైసీపీలో జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మేయర్ సురేశ్ బాబు మధ్య మూడుముక్కల ఆట నడుస్తోంది. కడప అసెంబ్లీ స్థానంపై రవీంద్రనాథరెడ్డి ఎప్పటి నుంచో కన్నేశారు. ఇటీవలే మేయర్ సురేశ్ బాబుకు జిల్లా అధ్యక్ష పదవి తొలగించి ఆయనకు కట్టబెట్టారు. ఇప్పుడు కార్పొరేషన్లో రవీంద్రనాథరెడ్డి మేయర్ వర్గాలుగా పలువురు కార్పొరేటర్లు ముద్రపడ్డారు. మేయర్ సురేశ్ బాబు అనుచరుడిగా ముద్రపడ్డ సూర్యనారాయణ ఇప్పటికే టీడీపీలో చేరారు. ఇపుడు మేయర్, మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా అధ్యక్షుడి వర్గంగా ముద్రపడ్డ కొందరు కార్పొరేటర్లు టీడీపీ గూటిలో చేరేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ముఖ్యంగా రెడ్డి కార్పొరేటర్లుగా ఉంటున్న కొందరు టీడీపీ జిల్లా అధ్యక్షుడితో టచ్లోకి వెళ్లి పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 15 మంది కార్పొరేటర్లు సైకిల్ ఎక్కనున్నారని సమాచారం. వీరందరిని ఒకేసారి కాకుండా వారం వారం టీడీపీలో చేరే విధంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్లాన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఎంపీ అవినాశిరెడ్డి కడపలోని తన స్వగృహానికి రావాలంటూ పలువురికి ఫోన్ చేయడంతో కొందరు కార్పొరేటర్ల కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఐదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు తమను ఎవరు పట్టించుకోలేదని అవినాశ్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అంజద్ బాషా, మేయర్ సురేశ్ బాబుతో ఎంపీ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. దీంతో అక్కడి రాజకీయం రసవత్తరంగా మారింది.

# ఎంపీ విజయసాయిరెడ్డి నా భార్యను లోబర్చుకున్నాడు

## న్యాయం చేయాలని ప్రజాదర్బార్‌లో లోకేశ్‌కు వినతి

అమరావతి,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17: వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అక్రమాలను బయటపెట్టి.. పోరాడుతున్నందుకు తనను బదిలీ చేయించారని, తన భార్యను లోబర్చుకొని విశాఖపట్నంలో రూ.1500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని శాంతి భర్త మదన్ మోహన్ ఆరోపించారు. విజయసాయికి డిఎన్ఎ పరీక్షలు నిర్వహించి వాస్తవాలు నిగ్గుతేల్చాలని మంత్రి నారా లోకేష్‌కు కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ విజ్ఞప్తి చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు. ఉండవల్లి నివాసంలో నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేష్‌ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. తాను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ (ఐఐపి)లో అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేస్తున్నానని, ఎంపీ విజయసాయి రెడ్డి తన భార్య కళింగిరి శాంతిని లోబర్చుకొని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్దఎత్తున భూములు కొల్లగొట్టారని ఆరోపించారు.

## ఢిల్లీలో తారాస్థాయికి వాయు పొల్యూషన్

న్యూఢిల్లీ, : దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి తీవ్ర స్థాయికి చేరింది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 400 మార్క్‌ను దాటింది. గాలి కాలుష్యానికి తోడు చలి తీవ్రతకూడా పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 5 డిగ్రీల కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ డేటా ప్రకారం.. ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 421గా నమోదయ్యాయి. నగరంలోని 37 మానిటరింగ్ స్టేషన్లలోని 26 స్టేషన్లు 400 మార్క్‌ను దాటాయి. జహంగీర్‌పురిలో ఏక్యూఐ లెవల్స్ 466గా నమోదయ్యాయి. ఆనంద్ విహార్‌లో 465, బవానా ప్రాంతంలో 465, రోహిణి ప్రాంతంలో 462, లజ్‌పత్ నగర్‌లో 461, అశోక్ విహార్‌లో 456, పంజాబి భాగ్‌లో 452గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. రాజధానిలో కాలుష్యం మరోసారి తీవ్రస్థాయికి చేరడంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గాలి నాణ్యత పెంచేందుకు చర్యలు చేపట్టింది. మంగళవారం నుంచి ఢిల్లీలో మరోసారి గ్రాఫ్ 4 ఆంక్షలను విధించినట్లు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించారు.

## అల్లు అర్జున్ ను సొంతం చేసుకొనే పనిలో

# వైసీపీ వర్సెస్ మెగా ఫ్యాన్స్

ఏలూరు,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17: సంధ్య థియేటర్ ఘటనలో టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్, ముందస్తు బెయిల్‌పై రిలీజ్ కావడం పెద్ద బర్నింగ్ టాపిక్ అయ్యింది. అటు తెలుగు రాష్ట్రాల్లో, ఇటు తెలుగు ప్రజలున్న ప్రతిచోటా, ఇక టాలీవుడ్‌లో అయితే ఏ రేంజిలో చర్చ జరిగిందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో 24 గంటల్లోనే బన్నీ బయటికొచ్చేశారు. దీంతో దొరికిందే ఛాన్స్ అంటూ ఎవరికి తోచినట్లు వాళ్లు మాట్లాడుకుంటూ ఉండగా, క్రెడిట్ కోసం మెగాభిమానులు, వైసీపీ క్యాడర్ మధ్య క్రెడిట్ ఫైట్ మొదలైంది. మెగా ఫ్యామిలీనే చేసిందని మెగాభిమానులు చెప్పుకుంటూ ఉంటే, కానే కాదని చేసిందంతా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డేనని వైసీపీ కార్యకర్తలు, అభిమానులు చెప్పుకుంటున్న పరిస్థితి. మధ్యలో అటు మెగాభిమానులకు, ఇటు వైసీపీకి గట్టిగా కౌంటర్ ఇస్తూ ఇక చాలు ఆపండ్రా బాబోయ్ బెయిల్ హైకోర్టు ఇచ్చిందన్న విషయం మరిచిపోయి కొట్టుకుంటున్నారేంటి? అంటూ కౌంటర్ ఇచ్చి పడేస్తున్నారు. దీనంతటికీ కారణం అల్లు అర్జున్ నియమించుకున్న న్యాయవాది సిర్గాపూర్ నిరంజన్ రెడ్డే. 1970 జూలై 23న నిర్మల్ జిల్లా సిర్గాపూర్‌లో విద్యాసాగర్ రెడ్డి, విజయలక్ష్మి దంపతులకు నిరంజన్ రెడ్డి జన్మించారు. హైదరాబాద్‌లో ఉన్నత విద్య పూర్తి చేసి పుణెలోని సింబయాసిస్ లా కాలేజీలో న్యాయవిద్య పూర్తి చేశారు. 1994 నుంచి సుప్రీం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 2016లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఆయనకు సీనియర్ న్యాయవాది హోదాను కల్పించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల తరపున పలు కేసుల్లో స్పెషల్ సీనియర్ కౌన్సిల్‌గా పనిచేసి, రాష్ట్ర విభజన అనంతరం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులయ్యారు. అలా నిరంజన్ రెడ్డి వృత్తి చేస్తూ, సినిమాలు తీయడం, వ్యాపారాలు చేయడం ఆది నుంచీ చేస్తున్నదే. 2010 నుంచే సినిమాలు తీస్తున్న ఆయన, 2022లో మ్యాట్నీ ఎంటర్‌టైన్‌మెంట్ పేరిట నిర్మాణ సంస్థను కూడా స్థాపించారు. చిన్న చిన్న సినిమాలతో పాటు పెద్ద హీరోలతోనూ తీశారు. అక్కినేని నాగార్జునతో గగనం, వైల్డ్ లాగ్, మెగాస్టార్ చిరంజీవితో ఆచార్య సినిమాలను నిర్మించారు. వీటన్నింటికీ మించి చిరు అంటే విపరీతమైన అభిమానం, మెగా ఫ్యామిలీకి సంబంధించిన లీగల్ వ్యవహారాలు కూడా చూసుకుంటున్నారు. మరోవైపు వైఎస్ ఫ్యామిలీకి అత్యంత ఆప్తుడే. వైఎస్ మరణాంతరం వైఎస్ జగన్‌కు మరింత దగ్గరకావడం అక్రమాస్తుల కేసులు మొదలుకుని ఇప్పటి వరకూ ఏమున్నా చూసుకుంటూ వస్తున్నారు. దీనికి తోడు అటు వైఎస్ ఫ్యామిలీకి, ఇటు వైసీపీకి సంబంధించి లీగల్‌గా ఏమున్నా సరే నిరంజన్ రెడ్డే చూసుకుంటున్నారు. ఈ క్రమంలోనే నిరంజన్‌రెడ్డిని వైసీపీ తరపున రాజ్యసభ అభ్యర్థిగా 2022 మే 17న వైఎస్ జగన్ పెద్దల సభకు పంపారు. బన్నీ అరెస్ట్ అయిన నిమిషాల వ్యవధిలోనే అల్లు అరవింద్ నుంచి మెగాస్టార్‌కు ఫోన్ కాల్ వెళ్లిందని, ఆయన నేరుగా నిరంజన్ రెడ్డిని రంగంలోకి దింపారన్నది నడుస్తున్న చర్చ. తన హీరో, పెద్ద తలకాయ చెప్పడంతో వేరే పనులేమీ పెట్టుకోకుండా బెయిల్ వ్యవహారమే నిరంజన్ చూసుకున్నారని తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం బెయిల్ వచ్చేంత వరకూ మేనల్లుడి వ్యవహారాన్ని భుజానికెత్తుకొని చిరంజీవి చూసుకున్నారంటూ మెగాభిమానులు చెప్పుకుంటున్నారు. షూటింగ్‌లో బిజీబిజీగా ఉన్న చిరు మధ్యలోనే వదిలేసి హుటాహుటిన అల్లు అర్జున్ నివాసానికి చేరుకున్నారు. మూడు గంటలపాటు నిరంజన్ రెడ్డితో టచ్‌లోకి మినిట్ మినిట్ ఏం జరుగుతోందని చిరు తెలుసుకున్నారట. ఏం చేసైనా సరే అల్లు అర్జున్‌ను గంట కూడా జైలులో పెట్టకూడదని చిరు, అరవింద్ ఇద్దరూ న్యాయ నిపుణులు, లాయర్‌తో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సెట్ చేసుకుంటూ వచ్చారని ఈ క్రెడిట్ అంతా మెగా ఫ్యామిలీకే అని వస్తుందని మెగాభిమానులు చెప్పుకుంటన్న పరిస్థితి. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఇందులో కలుగజేసుకోవడంతో అంతా సవ్యంగా సాగిందని, నేరుగా ఆయన రాకపోయినా అన్నీ ఫోన్‌లోనే చూసుకున్నారని జనసైనికులు, కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికలు మొదలుకుని పుష్ప రిలీజ్ వరకూ వైసీపీ క్యాడర్, నేతలు అల్లు అర్జున్ ఆకాశానికెత్తుతూ వస్తున్నారు. ఎంతలా అంటే రానున్న ఎన్నికల్లో వైసీపీ కండువా కప్పేసుకుంటాడనేంతలా. ఆఖరికి బన్నీ అరెస్టుపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ట్వీట్ చేయడం ఇదొక చర్చకు దారితీసింది. అనవసర విషయాల్లో కలుగజేసుకోవడం, క్రెడిట్ కొట్టేయడానికి వైసీపీ ముందుంటుందనే విమర్శలు వెల్లువెత్తాయి. అయితే తన పార్టీ ఎంపీ, తన లీగల్ వ్యవహారాలు చూసుకునే వ్యక్తి నిరంజన్ రెడ్డికి జగన్ చెప్పడం వల్లే, ఆయన రంగంలోకి దిగారన్నది వైసీపీ చెప్పుకుంటున్న మాట. నేరుగా వైఎస్ జగన్ రంగంలోకి దిగడంతోనే బెయిల్ వచ్చిందని ఈ క్రెడిట్ అంతా జగన్‌దేనని, వైసీపీకే దక్కాలని క్యాడర్ చెప్పుకుంటున్న పరిస్థితి. థ్యాంక్యూ నిరంజన్ రెడ్డి అంటూ వైసీపీ ఆయన్ను దేవుడిలాగా చూస్తున్న పరిస్థితి. అటు మెగాభిమానులు, ఇటు వైసీపీ వీరాభిమానులు ఈ విషయంపైనే సోషల్ మీడియా వేదికగా పెద్ద ఫైట్ చేసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకూ అల్లు అర్జున్ అంటే అస్సలు పడని, కనీసం పుష్ప2ను కనీసం పట్టించుకోని మెగా ఫ్యామిలీ ఇంటికొచ్చి క్రెడిట్ కొట్టేస్తామంటే అస్సలు ఊరుకునే ప్రసక్తే లేదని వైసీపీ క్యాడర్ వాదిస్తోంది. ఇదంతా కాదు మా ఫ్యామిలీ మెంబర్ బన్నీ కావడంతో, ఇంటి, ఇండస్ట్రీ పెద్దన్నగా ఉన్న చిరంజీవి రాకతోనే ఇదంతా సాధ్యమైందని మెగాభిమానులు చెప్పుకుంటున్నారు. ఇలా ఎవరికి తోచినట్లు వాళ్లు విమర్శలు, ఆరోపణలు అంతకుమించి కౌంటర్లు ఇచ్చుకుంటూ సోషల్ మీడియాలో రచ్చ రచ్చే చేస్తున్నారు. థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌తో ప్రమేయం, ఏ మాత్రం సంబంధం లేకపోవడంతో బన్నీకి హైకోర్టు బెయిల్ ఇచ్చిందని ఫ్యాన్స్, బన్నీ ఆర్మీ అటు ఇటూ ఇద్దరికీ కౌంటర్ ఇచ్చి పడేస్తోంది. అల్లు అర్జున్ ఎంతైనా డబ్బున్నోడు గనుక జస్ట్ కొన్ని గంటల్లోనే అరెస్ట్, జైలు, బెయిల్, విడుదల అయ్యాడని సామాన్యుడి నోట వినిపిస్తున్న మాట. బన్నీ అరెస్ట్ మొదలు బయటికొచ్చేంతవరకూ జరిగినదంతా చట్టం, న్యాయం నత్తనడకన నడుస్తున్నాయనే చర్చ సైతం నడుస్తోంది



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** తెలంగాణ శాసనసభ మూడు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య ఈ బిల్లులకు ఆమోదం తెలిపింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండా బిల్లులను ఆమోదించారు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. లగచర్ల రైతుకు సంకెళ్లు వేయడంపై చర్చ జరపాలని డిమాండ్ చేసింది. వాయిదా తీర్మానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నిరసనల మధ్యే శాసనసభ మూడు బిల్లులను ఆమోదించింది. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఆ తర్వాత సభ నేటికి వాయిదా పడింది. ఎఫ్ఆర్బీఎమ్ రుణాలపై సభలో రగడ చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం అసెంబ్లీ మొదలవగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్బీఎమ్ రుణాలపై మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని భట్టి తెలిపారు. అయితే భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై హరీష్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది అవాస్తవమన్నారు. రూ.51 వేల కోట్ల అప్పు చేశామని ఒప్పుకున్నారన్నారు. ఇవాళ మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకున్నారని.. ఒక్క ఏడాదిలో లక్షా 27వేల కోట్ల అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రూ.4 లక్షల కోట్ల అప్పులు చేశామని చెప్పుకొచ్చారు. గోరంతను కొండత చేసి గ్లోబల్స్ ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని హరీష్ మండిపడ్డారు. ఆదాయాన్ని సమకూర్చడంలో కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉందని.. హామీలను నెరవేర్చడమం పెద్ద సమస్యే కాదని ఎన్నికల ముందు భట్టి విక్రమార్క చెప్పారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చాక ఏడాది అయింది హామీలు నెరవేర్చమని అడిగితే అప్పుల పేరు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ఏడు లక్షల కోట్లు అని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం అంతా తప్పు అని సభ ద్వారా చెబుతున్నట్లు మాజీ మంత్రి తెలిపారు.అయితే హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రి భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను బీఆర్ఎస్ తప్పువదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. అప్పులపై చర్చ జరగాలనే శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. "అప్పులపై చర్చకు మేం సిద్ధం.. బీఆర్ఎస్ సిద్ధమా?" భట్టి సవాల్ విసరగా.. అందుకు మాజీ మంత్రి హరీష్ రావు సై అన్నారు. భట్టి సవాల్‌ను స్వీకరిస్తున్నామని.. అప్పులపై చర్చకు సిద్ధమని హరీష్ రావు ప్రకటించారు. మరోవైపు రేవంత్ ప్రభుత్వంపై తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ అనుమతించాలని సభలో హరీష్ రావు కోరారు. ఇప్పటికిప్పుడు అప్పులపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. సమావేశాలు ముగిసేలోపైనా అప్పులపై చర్చించాలని పట్టుబడ్డారు. ప్రభుత్వం చెప్తున్న అప్పులకు, వాస్తవ అప్పులకు తేడా ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌పై భట్టి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ సభ్యులా మాపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చేది. బీఏసీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. గడిచిన పదేళ్లు బీఏసీ ఎలా నిర్వహించారో మర్చిపోయారా? గతంలో పాటించిన నిబంధనలే ఇప్పుడూ పాటించాలి కదా ఎవరైనా రూల్స్ బుక్ ప్రకారమే నడవాలి" అని మంత్రి భట్టి వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన బీఆర్ఎస్ నేతలు నీతులు మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు ఉన్నాయని.. ఆ బిల్లులు పెండింగ్‌లో పెట్టింది బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు చేశారు. 40 వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిందని తెలిపారు. ప్రతి గింజా తామే కొంటామని సివిల్ సప్లయ్‌లో 18 వేల కోట్ల బకాయిలు పెట్టారన్నారు. హరీష్ రావుకు ఎప్పుడు నిజాలు మాట్లాడే అలవాటు లేదని.. హరీష్ రావు అబద్ధాలు చెబితే

# నారాయణ స్కూలులో స్టూడెంట్ సూసైడ్

### విద్యార్థి సంఘాల ఆందోళన

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో తీవ్ర విషాదం జరిగింది. నారాయణ స్కూల్‌లో చదివే ఏడో తరగతి విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో బాలుడి కుటుంబం విషాదంలో మునిగిపోయింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడిని విగతజీవిగా చూసి అతని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. తన కొడుకు చావుకు కారణం నారాయణ విద్యాసంస్థల నిర్వాహకులేనని ఆరోపిస్తున్నారు. బాలుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ శివారులోని హయత్‌నగర్?లో నారాయణ రెసిడెన్షియల్ స్కూల్? ఉంది. దాంట్లో లోహిత్ అనే విద్యార్థి ఏడో తరగతి చదువుతున్నాడు. కొద్ది రోజులుగా లోహిత్ చదువు విషయంలో ఒత్తిడికి గురవుతున్నాడు. ఇదే విషయాన్ని పేరెంట్స్‌కు చెప్పాడు. వారు సర్దిచెప్పి పంపారు. ఈ నేపథ్యంలో.. సోమవారం హాస్టల్?లో ఆత్మహత్మ చేసుకున్నాడు. ఎవరూ లేని సమయంలో రూమ్‌లోని ఫ్యాన్?కు ఉరి వేసుకున్నాడు. గమనించిన తోటి విద్యార్థులు సిబ్బందికి సమాచారం అందించారు. కానీ.. ఇప్పటికే లోహిత్ మృతిచెందాడు. ఈ విషయం తెలిసిన లోహిత్ తండ్రి.. విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. లక్షలు పోసి స్కూలుకు పంపింతే.. కొడుకు శవాన్ని గిఫ్టుగా ఇచ్చారని రోదించారు. నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం నిర్లక్ష్యం, టీచర్ల వేధింపులు వల్లే తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. ఇది ఆత్మహత్యనా.. ఏమైనా చేశారా అనే అనుమానం ఉందన్నారు. తన కొడుకు చనిపోయిన విషయాన్ని ఆలస్యంగా చెప్పారని వివరించారు. చదువు విషయంలో తన కుమారుడిని ఎక్కువగా ఇబ్బంది పెట్టొద్దని గతంలోనే చెప్పానని స్పష్టం చేశారు. చదువు ఒత్తిడి మాత్రమే కాకుండా.. ఈ స్కూల్ లో ఇంకా ఏదో జరుగుతుందని అనుమానం వ్యక్తం చేశారు. నారాయణ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలోనూ నారాయణ విద్యా సంస్థల్లో చాలామంది విద్యార్థులు సూసైడ్ చేసుకున్నారు. తీవ్రమైన ఒత్తిడి కారణంగానే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. టీచర్లు, సిబ్బంది విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నారనే ఫిర్యాదులూ ఉన్నాయి. ఇన్ని ఘటనలు జరుగుతున్నా.. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా.. ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

వినూత్నంగా అసెంబ్లికి వచ్చారు. రైతులకు బేడిలు వేస్తారా అంటూ గులాబి పార్టీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. తెలంగాణ శాసనసభ సమావేశాలు అధికార కాంగ్రెస్ సభ్యులు వర్సెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులుగా కొనసాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా లగచర్లలో రైతుల అరెస్ట్ ఘటనపై సభలో చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. చర్చకు బీఆర్ఎస్ ఇచ్చిన పిటిషన్ ను స్పీకర్ ప్రసాద్ కుమార్ తోసిపుచ్చారు. మరోవైపు వాయిదా తీర్మానాల కోసం బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేసినా ప్రయోజనం



లేకపోయింది. విపక్షాల నిరసనల మధ్య తెలంగాణ అసెంబ్లీ 3 కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులతో పాటు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లులను రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. విపక్ష సభ్యులు లగచర్లలో రైతుల చేతికి సంకెళ్లు వేయడం దారుణమంటూ విపక్షాలు గగ్గోలు చేస్తుండగా నిరసనల మధ్య మూడు బిల్లులకు ఆమోదం లభించింది. చర్చ జరపకుండా బిల్లులను ఆమోదించడంపై విపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. అనంతరం రాష్ట్రంలో పర్యాటక రంగంలో చేయాల్సిన మార్పులు, నూతన విధానంపై కొంతసేపు చర్చ జరగగా.. తెలంగాణ అసెంబ్లీ బుధవారానికి వాయిదా పడింది. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వచ్చిన బాధలు ఎవరికీ రావద్దని ఏకంగా మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో మంత్రి సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అది కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి కావడం గమనార్హం. తెలంగాణ అసెంబ్లీ మంగళవారం ప్రారంభమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇతర పార్టీల ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చారు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రం ఇంకా రాలేదని అందరూ అనుకుంటుండగా, కొందరు చేతులకు బేడీలు ధరించి ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం అంటూ నినాదాలు చేస్తూ వస్తున్నారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ తరహాలో వస్తుంటే కేటీఆర్, హరీష్ రావులు కూడా అదే తరహాలో వస్తారంటూ.. అందరూ ఎదురుచూపుల్లో ఉండగా, ఆ ఇద్దరు మాత్రం సాఫీగా వచ్చారు. అంతేకాదు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ బ్లాక్ షర్ట్స్ ధరించి రావడం విశేషం. ఈ విషయంపై మీడియా కూడా అంతగా దృష్టి సారించని సమయంలో మంత్రి సీతక్క అసెంబ్లీ లాబీ వద్దకు వచ్చారు. సీతక్క మాట్లాడుతూ.. కేటీఆర్, హరీష్ రావులు తమ చేతులకు బేడీలు వేసుకోకుండా, కేవలం ఆ పార్టీ ఎమ్మెల్యేలకు బేడీలు వేయించి నిరసన వ్యక్తం చేయడం చూసి ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. ఈ వ్యవహారంతోనే కేటీఆర్, హరీష్ రావుల దొరతనం మరోసారి బయటపడిందన్నారు. నిరసన వ్యక్తం చేయడంలోనూ బీఆర్ఎస్ నేతలో సమానత్వం లేదని, తమ దురహంకారాన్ని కేటీఆర్, హరీష్ లు బయట పెట్టారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కనీసం 10 సార్లు బేడీలు వేశారని, అప్పుడు అధికారుల మీద చర్యలు లేవన్నారు. ప్రస్తుతం రైతుకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి చర్యలు కూడా తీసుకున్నారన్నారు. ఆమాత్రం కూడా తెలియకుండా బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకునేందుకు తెగ తాపత్రయ పడుతుందంటూ మంత్రి సీతక్క అన్నారు. ఇలా మంత్రి సీతక్క చెప్పగానే, మీడియా లాబీలోని ప్రతినిధులు ఔను నిజమే కదా, మనం గమనించలేక పోయామేనంటూ చర్చించుకోవడం విశేషం. మొత్తం మీద సీతక్క చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

# సంక్రాంతికి రేవంత్ పూర్తి సైన్యం

**మొదటిపేజీ తరువాయి...**



ఇప్పటికే రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. తమ అనుచరులకు కేబినెట్ బెర్తులు ఇవ్వాలని అటు రేవంత్ రెడ్డి, ఇటు భట్టి విక్రమార్క పార్టీ హైకమాండ్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.. అయితే.. దీనిపై మళ్లీ రాహుల్ గాంధీతో చర్చించి ఫైనల్ గా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం..సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇంకా ఆరుగురు కొత్త వారికి కేబినెట్‌లో చోటుకి అవకాశం ఉంది. దీంతో కచ్చితంగా ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల వారికి కేబినెట్ విస్తరణలో బెర్త్ కచ్చితంగా దక్కే అవకాశం ఉంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులతో పాటు మిగిలిన మరో రెండు పదవులు ఎవరికి ఏ జిల్లాకు దక్కుతాయనే ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది.అయితే.. కేబినెట్ విస్తరణలో మిగిలిన మంత్రి పదవుల భర్తీతో పాటు ఇప్పుడు మంత్రులకు ఉన్న శాఖలు మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణ తో పాటు ఇప్పటికీ ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను కూడా భర్తీ చేస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ టూర్ల నేపథ్యంలో సంక్రాంతి నుంచి పూర్తి సైన్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన పరుగులు పెట్టించనున్నారని కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది..




**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** తెలంగాణ రాష్ట్రంలో సోమవారంతో గ్రూప్ 2 పరీక్షలు ముగిశాయి. మొత్తం 783 గ్రూప్ 2 పోస్టుల భర్తీకి రెండు రోజుల పాటు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. డిసెంబరు 15, 16 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా 1368 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. అయితే సాధారణంగా గ్రూప్ 2 పరీక్షకు గణనీయమైన పోటీ ఉంటుంది. దరఖాస్తు సమయంలో కూడా దాదాపు ఐదున్న లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఏం జరిగిందో తెలియదుగానీ పరీక్షకు మాత్రం కనీసం సగం మంది కూడా హాజరుకాలేదు. డిసెంబర్ 15 (ఆదివారం) జరిగిన పేపర్ 1 పరీక్షకు 2,57,981 మంది అంటే 46.75 శాతం మంది, పేపర్ 2 పరీక్షకు 2,55,490 మంది అంటే 46.30 మంది పరీక్ష రాశారు. ఇక డిసెంబరు 16న ఉదయం జరిగిన పేపర్ 3 పరీక్షకు 2,51,738 (45.62 శాతం) మంది, మధ్యాహ్నం జరిగిన పేపర్ 4 పరీక్షకు 2,51,486 (45.57 శాతం) మంది హాజరయ్యారు. పేపర్ 3 (ఎకానమీ) కఠినంగా ఉన్నట్లు అభ్యర్థులు తెలిపారు. ఈ పేపర్‌లో కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్‌లు, సర్వేలు, పంటలు, జనాభా లెక్కలు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, మహాలక్ష్మి పథకం, రెవెన్యూ లోటు, జిల్లాల ర్యాంకులు తదితర అంశాలపై ప్రశ్నలు వచ్చాయని అభ్యర్థులు తెలిపారు. ఇక సోమవారం మధ్యాహ్నం జరిగిన పేపర్ 4 (తెలంగాణ ఉద్యమం, చరిత్ర) పరీక్షలో తెలంగాణ తల్లి విగ్రహంపై సహా తెలంగాణ ఉద్యమం, కమిటీలు, ఉద్యమకారులు, సంస్థలు, పార్టీలు, ఉద్యమ గేయాలు, రైతు ఉద్యమాలు, నిజాం పాలన, విప్లవ సంస్థలు, ఎన్టీఆర్, చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ వంటి అంశాలపై ప్రశ్నలు అడిగారు. ఉద్యమంలో కేసీఆర్, సోనియాగాంధీ, చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ పాత్రలపై కూడా ప్రశ్నలు వచ్చాయి. అన్నింటికన్నా పేపర్ 4 పరీక్ష సులభంగా ఉన్నట్లు అభ్యర్థులు పేర్కొన్నారు. ఈ పరీక్ష ఫలితాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.

# థియేటర్ తొక్కిసలాట ఘటన

**-బాలుడు శ్రీతేజ్ పరిస్థితి విషమం**
**-ఆస్పత్రిలో పరామర్శించిన సిపి సివి ఆనంద్**
**-సంధ్య థియేటర్ లైసెన్స్ రద్దు దిశగా చర్యలు**

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్17:** ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్‌కు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. మంగళవారం కిమ్స్ ఆసుపత్రికి వచ్చిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్.. వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినాతో కలిసి బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. '13 రోజులుగా బాలుడికి చికిత్స కొనసాగుతోంది. ప్రస్తుతం వెంటిలేటర్ సాయంతో చికిత్స అందిస్తున్నారు. డిసెంబరు 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ్‌కు ఆక్సిజన్ అందక బ్రెయిన్ డ్యామేజ్ అయింది. వెంటిలేటర్ సాయంతో ఆక్సిజన్ అందిస్తున్నారు. పూర్తిగా కోలుకునేందుకు సమయం పడుతుందని వైద్యులు చెబుతున్నారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు బులిటెన్ విడుదల చేస్తారని సీపీ తెలిపారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇదిలావుంటే ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 4న రాత్రి పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల జరిగిన ఘటనపై లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలంటూ నోటీసులు జారీ చేశారు. దీనిపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. థియేటర్‌కు ఇరువైపులా రెస్టారెంట్‌లు ఉన్నాయని, నటులొస్తే భద్రత కల్పించలేమని చిక్కడపల్లి పోలీసులు ముందుగానే హెచ్చరించినట్టు ఓ రిపోర్టు సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికే వైరల్ అయింది. సంధ్య 70ఎంఎం, 35ఎంఎం రెండు థియేటర్లు ఒకేచోట ఉండగా, వీటిలో దాదాపు 2,520 సీటింగ్ కెపాసిటీ ఉంది. మహిళలు థియేటర్‌లోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా ఎంట్రీ, డిస్‌ప్లే బోర్డులు ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ప్రేక్షకులు థియేటర్‌లోకి వెళ్లేందుకు ఒకటే మార్గం ఉంది. ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చే విధంగా ప్రోత్సహిస్తోన్న యాజమాన్యం .. రద్దీని నియంత్రించేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందడం, బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనను పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఈ కేసులో ఇప్పటికే అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. తాజాగా సంధ్య థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు ఇచ్చారు.

# జమిలితో దేశాభివృద్ధికి బాటలు

**కోల్‌కతా, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్17:** జమిలి ఎన్నికల ద్వారా తరచూ ఎన్నికలు జరిగే అవకాశం ఉండదు కనక దేశాభివృద్ధికి దోహదపడుతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల ప్రక్రియకు అది మరింత ఊతమిస్తుందన్నారు. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కోల్‌కతాలో ఓ ఆదివాసి సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఆయన.. ఏటా ఓట్ల కోసం వచ్చే నేతలతో ఓటర్లు విసిగిపోయారని, తరచూ అటువంటి పరిస్థితి కోరుకోవడం లేదన్నారు. జమిలి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తరుణంలో కోవింద్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'జమిలి ప్రతిపాదన 2029-30లో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చిన తర్వాత ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతమున్న జీడీపీకి అదనంగా మరో 1.5శాతం పెరుగుతుంది. ఒకవేళ ఇదే జరిగితే జీడీపీ 10శాతం పెరగడానికి ఎక్కువ సమయం పట్టదు. దాంతో ప్రపంచంలోనే మూడు, నాలుగో ఆర్థిక శక్తిగా మన దేశం నిలుస్తుంది' అని మాజీ రాష్ట్రపతి పేర్కొన్నారు. ఎన్నికల ఈ ప్రక్రియకు ఏకకాల ఎన్నికలు మరింత ఊతమిస్తాయని మాజీ రాష్ట్రపతి పేర్కొన్నారు. నేతలు ఏటా ఓట్లు అడగాల్సి వస్తే.. అభివృద్ధికి సంబంధించిన హామీలు ఎందుకు అమలు చేయలేదు అన్న ప్రశ్నకు ప్రజలకు సమాధానం ఇవ్వాలన్నారు. ఇలా ప్రతిసారి ఎన్నికలు జరగడం వల్ల పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు ఓటర్లు కూడా విముఖత చూపిస్తారని చెప్పారు. జమిలి నివేదికపై మాట్లాడుతూ ఉన్నతస్థాయి కమిటీ ఛైర్మన్‌గా అనేక రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమైన విషయాన్ని కోవింద్ గుర్తుచేసుకున్నారు. మొత్తంగా వీటికి సంబంధించి 18వేల పేజీల నివేదిక ప్రస్తుతం అందరికీ అందుబాటులో ఉందన్నారు. ఎలాంటి గ్రంథాలయాలకు వెళ్లకుండానే ఒకే ఒక్క మౌజ్ క్లిక్‌తో వాటన్నింటినీ చూడొచ్చన్నారు.

ఈ నేపథ్యంలో.. సోమవారం హెూస్టల్?లో ఆత్మహత్మ చేసుకున్నాడు. ఎవరూ లేని సమయంలో రూమ్‌లోని ఫ్యాన్?కు ఉరి వేసుకున్నాడు. గమనించిన తోటి విద్యార్థులు సిబ్బందికి సమాచారం అందించారు. కానీ.. ఇప్పటికే లోహిత్ మృతిచెందాడు. ఈ విషయం తెలిసిన లోహిత్ తండ్రి.. విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. లక్షలు పోసి స్కూలుకు పంపింతే.. కొడుకు శవాన్ని గిప్టుగా ఇచ్చారని రోదించారు. నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం నిర్లక్ష్యం, టీచర్ల వేధింపులు వల్లే తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. ఇది ఆత్మహత్యనా.. ఏమైనా చేశారా అనే అనుమానం ఉందన్నారు. తన కొడుకు చనిపోయిన విషయాన్ని ఆలస్యంగా చెప్పారని వివరించారు. చదువు విషయంలో తన కుమారుడిని ఎక్కువగా ఇబ్బంది పెట్టొద్దని గతంలోనే చెప్పానని స్పష్టం చేశారు. చదువు ఒత్తిడి మాత్రమే కాకుండా.. ఈ స్కూల్ లో ఇంకా ఏదో జరుగుతుందని అనుమానం వ్యక్తం చేశారు. నారాయణ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలోనూ నారాయణ విద్యా సంస్థల్లో చాలామంది విద్యార్థులు సూసైడ్ చేసుకున్నారు. తీవ్రమైన ఒత్తిడి కారణంగానే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. టీచర్లు, సిబ్బంది విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నారనే ఫిర్యాదులూ ఉన్నాయి. ఇన్ని ఘటనలు జరుగుతున్నా.. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా.. ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

# జగిత్యాల జిల్లాలో ఏసిబికి చిక్కిన ఫారెస్ట్ అధికారి

## 4500 లంచం తీసుకుంటుండగా పట్టివేత

**జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆఫీసుద్దీన్ ఏసీబీకి చిక్కాడు. కర్ర ట్రాన్స్ పోర్ట్ చేసే పల్లెపు నరేష్ వద్ద రూ.4500 లంచంగా తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అరెస్టు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన పల్లేపు నరేష్ జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం ఇప్పపల్లి వద్ద అన్లైన్ ఫర్మిషన్ తో మామిడి చెట్లు తొలగిస్తున్నాడు. వాటిని తరలించేందుకు రోడు అండ్ ట్రాన్స్పోర్ట్ పర్మిషన్ కోసం కథలాపూర్ మండల ఇంచార్జ్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అయిన అఫీసుద్దీన్ ను సంప్రదించాడు. పదివేలు ఇస్తేనే ఫర్మిషన్ ఇస్తానని చెప్పడంతో ముందుగా 5000 ఇచ్చాడు. మరో ఐదువేలు కావాలని అడగటంతో నరేష్ ఏసీబీ ని ఆశ్రయించాడు. నరేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో రంగంలోకి దిగిన ఏసిబికి అడ్డంగా దొరికాడు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్. కర్ర సప్లై చేసే నరేష్ మెట్ పల్లి లో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అఫీసుద్దీన్ కు 4500 రూపాయలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. 4500 రూపాయల నగదు సీజ్ చేసి ఆఫీసుద్దీన్ ను అరెస్ట్ చేశారు. మంగళవారం కరీంనగర్ ఏసిబి కోర్టురో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.

# జలమండలిలో కారుణ్య నియామకం



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** కాంగ్రెస్ ప్రభుత్వంలో జలమండలిలో నలుగురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగా మరణించిన నలుగురి ఉద్యోగుల వారసులకు. వారి వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాల్ని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు చెప్పారు. బాగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఇతరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు 12000 పథకాన్ని ప్రారంభించాలి

**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** ఎన్నికల సందర్భంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్షం భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం( బి కే ఎం యు అనుబంధం) జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశానికి హాజరైన మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా సామాజికంగా అట్టడుగున ఉన్న వ్యవసాయ కార్మికులకు సరైన సహకారం ప్రభుత్వ నుంచి అందాల్సిఉందని దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్న వారు అనేకమంది వ్యవసాయ కార్మిక కుటుంబాలకు చెందిన వారేననిఅన్నారు. నేటికీ ఇండ్లు లేక సరైన వైద్యం లేక వారి పిల్లలకు సరైన విద్య అందక అవస్థలుపడుతున్న వారు గ్రామీణ ప్రాంతాల్లో అసంఖ్యాకంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్లు దాటిన వ్యవసాయ కార్మికులకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ అందించాలని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు అందించాలని ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని, ఇళ్ల స్థలము లేని వ్యవసాయ కార్మికులకు స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు 6 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. 12 వేల రూపాయలు రెండు దఫాలుగా కాకుండా ఒకే దఫాలో చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేమిడాల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఎండి ఎక్బాల్, స్టాలిన్, జడ వెంకన్న పాల్గొన్నారు.



## టెస్ట్, టెక్ ఆధారిత పరీక్షలు

-నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తాం

-కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** ఎన్‌టీఏ 2025 పరీక్షల్లో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ఎన్‌టీఏ 2025 నుంచి ఉన్నత విద్యా సంస్థలకు ప్రవేశ పరీక్షలు మాత్రమే నిర్వహిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నుంచి నీట్-యూజీ పరీక్షను పెన్-పేపర్ విధానంలో నిర్వహించాలా లేదా ఆన్‌లైన్‌లో నిర్వహించాలా అనే అంశంపై ఆరోగ్య మంత్రిత్వ శాఖతో చర్చిస్తున్నామని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. భవిష్యత్‌లో కంప్యూటర్ అడాప్టివ్ టెస్ట్, టెక్ ఆధారిత ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం చూస్తోందని ఆయన అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కూడా 2025లో పూర్తిగా ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కొత్తగా 10 పోస్టులు సృష్టిస్తామని తెలిపారు. “ఎన్‌టీఏ కేవలం ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంట్రన్ పరీక్షల నిర్వహణకే పరిమితం అవుతుంది. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించబోదు. కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ)-యూజీని ఏడాదికి ఒకసారి నిర్వహిస్తాం. జీరో ఎర్రర్ టెస్టింగ్ ఉందని నిర్ధరించడానికి ఎన్‌టీఏ పనితీరులో అనేక మార్పులు ఉంటాయి” అని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించారు. ఈ ఏడాది నీట్ పరీక్ష పేపర్ లీక్ అవ్వడం, ఇతర అవాంతరాల కారణంగా పలు పరీక్షలు రద్దవ్వడం వల్ల ఎన్‌టీఏను పూర్తిగా ప్రక్షాళన చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఉన్నత స్థాయి ప్యానెల్ సిఫార్సు మేరకు తాజాగా సంస్కరణలు తీసుకొచ్చింది. ఎన్‌టీఏను కేవలం ప్రవేశ పరీక్షల నిర్వహణకే పరిమితం చేసింది.

# క్రీడా పోటీలు రాష్టస్థాయి ఎంపిక



**సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్తాయి సిఎం కప్ 2024 క్రీడా పోటీలు రాష్టస్థాయి పోటీలకు సెలెక్షన్స్ ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు మూడు రోజులు క్రీడాంశాలలో జరుగనున్నాయి. మంగళవారం ఈ క్రీడలకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ తో కలిసి హాజరయ్యారు. ముందుగా జిల్లాలోని అన్ని మండలాల నుండి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడాజ్యోతి వెలిగించి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యలను వెలికితీయడానికి సిఎం కప్ క్రీడాలను నిరహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని అందించడంతో పాటు మానసిక చురుకుదనం కలుగజేస్తాయని మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ క్రీడలను నిర్వహిస్తున్న నిర్వకులకు అభినందన తెలియజేసి క్రీడాకారులు గెలుపొటాములను పక్కనపెట్టి క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని ఆటలలో గెలుపు ఓటములు ముఖ్యం కాదు పాల్గొనడం ముఖ్యమని సిఎం కప్ క్రీడాలను సమర్తవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికాయంత్రాంగం సంభంధిత శాఖల సమన్వయముతో క్రీడాకారులకు అన్ని క్రీడా సౌకర్యాలతో పాటు భోజనం వసతి ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడలలో పాల్గొనాలన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్యా మాట్లాడుతూ ఖోఖో కబడ్డీ వాలీబాల్ క్రీడలతో పాటు ఫుట్ బాల్ హ్యాండ్ బాల్ బాస్కెట్ బాల్ బ్యాడ్మెంటన్ అథ్లెటిక్స్ స్విమ్మింగ్ యోగ భాక్సింగ్ సైక్లింగ్ జూడో చెస్ కిక్ భాక్సింగ్ బేస్ బాల్ రేజ్లింగ్ నెట్ బాల్ వుషో బ్రిలియడ్స్ క్రీడాల సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతయిందని జిల్లా స్తాయి క్రీడాలలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర స్తాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్బంగా చిన్నారులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ క్రీడాఅసోసియేషన్ల ప్రెసిడెంట్స్, సెక్రటరీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున దేవాలయంలో

## తొగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి ఆధ్వర్యంలో



**వెల్దుర్తి /నర్సాపూర్, యదార్థవాది డిసెంబర్ 17:** మెదక్ జిల్లావెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామ సమీపం లో నెలకొనివున్న తెలంగాణ కాశీగా ప్రఖ్యాతి గాంచిన శ్రీ మల్లికార్జున దేవాలయంలో తోగూట ఫీటాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి ఆధ్వర్యం మహా మహారుద్రాభిషేకం మంగళవారం నాడు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి లు కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై ప్రత్యేక పూజలలో భాగంగా పంచామృత అభిషేకం నిర్వహించారు, సందర్బంగా సునితారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పాడీ పంటలు సుభిక్షంగా వుండాలని మహారుద్రభిషేకం నిర్వహించారన్నారు అనంతరం ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రెండవ కాశిగా ప్రఖ్యాతి కాంచిన శ్రీ మల్లికార్జున బ్రమరాంబిక దేవాలయంలో ఇలాంటి ప్రత్యేక పూజలు చేయడం ఎంతో సంతోషకరమని మల్లికార్జున ఆలయానికి వచ్చినటువంటి భక్తులు మళ్లీ మళ్లీ వచ్చి స్వామివారిని దర్శనం చేసుకోవాలని భక్తులు ఎంతో ఆశపడతారని వారు ఈ దేవాలయాన్ని మళ్ళీ దర్శించుకోవాలని మనస్తత్వం ఎప్పుడు వస్తుంది అంటే వారు కోరిన కోరికలు తీరడంవల్లనే మళ్లీ మల్లికార్జున దేవాలయానికి వెళ్లి దర్శించుకోవాలని ఉత్సాహం వారిలో కలుగుతుంది ఇక్కడ మల్లికార్జున ఆలయంలో ప్రతి సంవత్సరం శ్రీ మల్లికార్జున ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలోనే బస్వాపూర్ శ్రీ మల్లికార్జున బ్రమరాంబిక ఆలయం అంటే ఒక ప్రత్యేకత పుట్టు లింగం ఉన్నదని ఆయన తెలియజేశారు ఆలయానికి ఎటువంటి సహాయ సహకారాలు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి సొసైటీ డైరెక్టర్ కిష్టగౌడ్ ఆలయ అధ్యక్షులు తలారి మల్లేశం అందుగులపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అనంత రెడ్డి వెన్నవరం మోహన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, పడిగే నర్సింలు ,నియోజకవర్గ స్థాయి బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించండి



**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలంటూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం స్థానిక ఖమ్మం రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ లగిచర్ల గిరిజన రైతులపై అక్రమ కేసులు బనాయించి ముఖ్యమంత్రి, మంత్రులు విలాసవంతమైన టూర్లలో ఊరేగుతున్నారని విమర్శించారు. లగిచర్ల గిరిజన రైతుల భూములను లాక్కుంటుంటే ఇదేమిటని భూములు మీకిస్తే మేమెట్ల బతకాలి అన్నందుకు వారిపై కేసులు నమోదు చేసి బెయిల్ రాకుండా కోర్టులో అడ్డుకుంటున్నారని అన్నారు. గిరిజన రైతులను చిత్రహింసలకు గురి చేస్తే హీర్యానాయక్ అనే రైతుకు చాతినొప్పి వస్తే బేడీలతో ఆసుపత్రికి తీసుకెళ్ళిన ప్రభుత్వ చెష్టలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. లగిచర్ల గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ నాయకులు నిలదీస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, పట్టణ పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ఆత్మకూర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తూడి నర్సింహ్మారావు, బత్తుల రమేష్, కొణతం సత్యనారాయణరెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, ముదిరెడ్డి అనిల్రెడ్డి, చింతలపాటి మధు, వీరస్వామి, కిషనానాయక్, శ్రీనివాస్డి, ఈదుల యాదగిరి, షకీల్, మీనయ్య తదితరులు ఉన్నారు.



**తిరుమల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** వినరో భాగ్యము విష్ణు కథ.. అని ఏమని రాశారో గానీ.. ఆ భాగ్యమే భాగ్యము.. దర్శన భాగ్యము చేతనే భక్త జనులకు సిరిసంపదనలిచ్చే కలియుగ దేవుడు.. వడ్డీ కాసుల వాడు.. ఆపద్బాంధవుడు.. శ్రీ వెంకటేశ్వరుడు. అలాంటి శ్రీనివాసుడు.. 33 నెలలుగా హుండీ ఆదాయంలో సెంచురీలు కొడుతున్నారు.. తాజాగా ఆగస్టు నెలలో తన రికార్డులు తానే బ్రేక్ చేశాడీ లక్ష్మీ వల్లభుడు.. ఇంతకీ శ్రీవారి ఆదాయం పెరుగుదల దేనికి సూచితం? దీని భావమేమి తిరుమలేశా!తిరుమలేశుడి హుండీ ఆదాయం ప్రతి నెల రూ. వంద కోట్లకు తగ్గేదే లేదన్నట్లు వస్తోంది. వెంకన్న ఆదాయం అంతకంతకు పెరుగుతూనే ఉంది. ఈ ఏడాది మొదటి 10 నెలల్లో రూ 1142.43 కోట్లకు చేరింది. తిరుమల వెంకన్న ఆదాయం నవంబర్ నెలలో రూ 111.30 కోట్లు వచ్చింది. దీంతో తిరుమల శ్రీవారికి 11 నెలల ఆదాయం కాస్తా రూ.1253.73 కోట్లకు చేరుకుంది.ఈ మధ్య కాలంలో ఘననీయంగా పెరిగిన భక్తుల రద్దీ తగ్గట్టుగానే హుండీ ఆదాయం కూడా రికార్డు స్థాయిలో నమోదు అవుతోంది. శ్రీవారికి కానుకలు సమర్పించే భక్తులు తిరుమలేశుడి ఆస్తుల విలువను అమాంతంగా పెంచుతున్నారు. వెల కట్టలేని వజ్ర వైడూర్యాలు, బంగారు ఆభరణాలు వెంకన్న సొంతం. కాగా ఈ ఏడాది మొదటి 6 నెలల హుండీ ఆదాయం రూ 670.21 కోట్లుగా శ్రీవారి ఖాతాకు జమైంది.శ్రీవారి ఆదాయం రికార్డులను చూస్తే.. రూ 116.46 కోట్లు, ఫిబ్రవరిలో రూ 111.71 కోట్లు, మార్చి నెలలో రూ 118.49 కోట్లు, ఏప్రిల్ నెలలో రూ 101. 63 కోట్లు, మే నెలలో రూ 108.28 కోట్లు, జూన్ నెలలో రూ 113.64 కోట్లు, జులై నెలలో రూ 125.35 కోట్లు, ఆగష్టు నెలలో రూ 125.67 కోట్లు, సెప్టెంబర్ నెలలో రూ 114.11 కోట్లు, అక్టోబర్ నెలలో రూ 107.30 కోట్లు, నవంబర్ నెలలో రూ 111.30 కోట్లు హుండీ కానుకల రూపంలో శ్రీవారి ఆదాయం టీటీడీ ఖాతాకు చేరింది.ప్రతి నెలా శ్రీవారిని దర్శించుకున్న భక్తులు, భక్తులు సమర్పించిన కానుకల వివరాలను డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఈ ఏడాదిలో అత్యధిక ఆదాయం ఆగస్టు నెలలోనే వచ్చినట్లు టీటీడీ లెక్కలు చెబుతున్నాయి. ఆగస్టు నెలలో శ్రీవారికి ఏకంగా 22.42 లక్షల మంది భక్తులు దర్శించుకోగా, శ్రీవారి హుండీ ఆదాయం రూ. 125.67 కోట్లు వచ్చినట్లు టీటీడీ ప్రకటించింది. ఆగస్టు నెలలో 1.06 లక్షల లడ్డూలను విక్రయించిన టీటీడీ 24.33 లక్షల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించినట్లు ప్రకటించింది.గత 33 నెలలుగా తిరుమల వెంకన్న ఆదాయం రూ. 100 కోట్ల మార్పును దాటుతోంది. 2022 మార్చి నెల నుంచి తిరుమలేశుడి హుండీ ఆదాయం ప్రతినెల రూ.100 కోట్లకు తగ్గకుండా టీటీడీ ఖాతాకు జమ అవుతూనే ఉంది. సామాన్య భక్తుల నుండి సంపన్నుడి దాకా హుండీలో సమర్పిస్తున్న కానుకల విలువ వెల్లువలా కొనసాగుతుండడంతో 2024 ఏడాది పూర్తి అయ్యే సరికి హుండీ ఆదాయం రూ. 1360 కోట్లకు పైగానే ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానం అంచనా వేస్తోంది.



**గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** ఈ ఎన్నికల్లో ఏపీ నుంచి బిజెపి ప్రాతినిధ్యం పెరిగింది. ఆ పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇందులో రాష్ట్ర మంత్రి ఒకరు అయ్యారు. ముగ్గురు ఎంపీలు అయ్యారు. అందులో ఒకరు కేంద్రమంత్రిగా ఎంపికయ్యారు. అయితే ఇంత ప్రాతినిధ్యం పెరిగినా ఏపీలో మాత్రం ఆశించిన స్థాయిలో పని చేయలేకపోతున్నారు బిజెపి ప్రజా ప్రతినిధులు. సాధారణంగా అయితే బిజెపి కేంద్రంలో అధికారంలో ఉన్నందున.. బిజెపి ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు ఎంతో ప్రాధాన్యం దక్కాలి. కానీ దురదృష్టవశాత్తు ఏపీలో కూటమి ఉండడం.. ఎన్ డి ఏ 3 అధికారంలోకి రావడానికి తెలుగుదేశం పార్టీ కారణం కావడంతో.. ఏపీ నుంచి చంద్రబాబుకు ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. మరోవైపు జనసేన అధినేత పవన్ ను బిజెపి బలంగా నమ్ముతోంది. దాని ఫలితంగా బిజెపి ప్రజా ప్రతినిధులకు పెద్దగా ప్రాధాన్యం దక్కడం లేదు. రాష్ట్ర శాసనసభలో వారు సాధారణ గెలిచిన సత్య కుమార్ యాదవ్ రాష్ట్ర క్యాబినెట్లో స్థానం పొందారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరి రాజమండ్రి ఎంపీగా గెలిచారు. అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి సీఎం రమేష్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. కానీ బిజెపికి మాత్రం రాష్ట్ర ప్రభుత్వ పరంగా, కేంద్ర ప్రభుత్వపరంగా ఎటువంటి ప్రాధాన్యత దక్కడం లేదు.బిజెపి నుంచి ఈసారి ఎమ్మెల్యేలుగా సుజనా చౌదరి, ఆదినారాయణ రెడ్డి లాంటి వారు ఎన్నికయ్యారు. విశాఖ నుంచి సీనియర్ నేత విష్ణుకుమార్ రాజు సైతం పోటీ చేసి గెలిచారు. అయితే వారంతా నామమాత్రం అయ్యారు. రాష్ట్ర మంత్రిగా ఎన్నికైన సత్య కుమార్ యాదవ్ పెద్దగా ముద్రచూపలేకపోతున్నారు. కేంద్ర మంత్రిగా ఎన్నికైన శ్రీనివాస వర్మ సైతం పార్టీ బలమైన ఉనికి చాటుకునే వ్యవహరించడం లేదన్నది ఆరోపణ. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా పురందేశ్వరి ఉన్నారు. అయితే ఎన్నికల అనంతరం బిజెపి బలంగా ప్రజల్లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నం చేయడం లేదన్న విమర్శ ఉంది. అయితే పేరుకే బిజెపికి ప్రాతినిధ్యం పెరిగింది కానీ.. ఆ పార్టీ బలం పెంచుకోలేకపోవడం లోటు.

## శరవేగంగా సాగుతున్న సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనులు

**హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** రానున్న వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్ కు తగ్గట్టు విద్యుత్ సరఫరా కోసం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ తగు చర్యలు చేపట్టింది. సంస్థ చైర్మన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వేసవి సన్నాహక చర్యల్లో భాగంగా జరుగుతున్న పనులను తనిఖీ చేసారు. మేడ్చల్ పరిధిలో బౌరంపేట్ లో నిర్మితవుతున్న 132 కేవీ సబ్ స్టేషన్ ను, టవర్ నిర్మాణ పనులు తనిఖీ చేసిన సీఎండీ, బౌరంపేట్ 33 / 11 కేవీ సబ్ స్టేషన్ లో అదనంగా ఏర్పాటు చేసిన 8 ఓంం పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ పరిధిలో 35 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 149 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, హబ్సి గూడ సర్కిల్ పరిధిలో 90 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 14 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 14 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 545 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, సైబర్ సిటీ సర్కిల్ పరిధిలో 127 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 4 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 25 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 232 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో 49 11 కేవీ ఫీడర్ల విభజన/ ఇంటర్లింకింగ్, 7 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 23 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 309 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, బంజారా హిల్స్ సర్కిల్ పరిధిలో 46 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 73 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలో 67 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 9 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 24 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 171 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, హైదరాబాద్ సౌత్ సర్కిల్ పరిధిలో 18 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 6 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 137 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు వంటి వివిధ పనులు చేపట్టారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ డిమాండ్ వినియోగం గతేడాది ఎండా కాలంతో పోల్చుకుంటే గణనీయంగా పెరుగుతున్నది. గతేడాది 3756 మెగావాట్లుగా నున్న గరిష్ట డిమాండ్ ఈ ఏడాది దాదాపు 16 % వృద్ధి తో 4352 మెగావాట్ల గా నమోదయ్యింది, గతేడాది 81.39 మిలియన్ యూనిట్లుగా నున్న వినియోగం దాదాపు 12 % వృద్ధితో 90.68 మిలియన్ యూనిట్లకు చేరింది. రాబోయే 2025 వేసవిలో సైతం విద్యుత్ డిమాండ్ గతం కంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో గణనీయమైన వృద్ధి నమోదు అవుతుందని అంచనా వేశారు. డిమాండ్ ఎంతగా పెరిగినా సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలనే ప్రభుత్వ ఆదేశాలనుసారం, విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, అధికారులు సిబ్బంది సెక్షన్ స్థాయిలో డిమాండ్ ను ముదింపు చేస్తూ తగు ఏర్పాట్లు చేసే పనుల్లో నిమగ్నం అయి వున్నారు.

# నిరసనలో నీరసం.. కనిపించని జనం..

## వైసిపి క్యాడర్లో అయోమయం

**నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** ప్రతిపక్షం చేసే పోరాటాలకు ప్రజా మద్దతు అవసరం. ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అయినప్పుడు మాత్రమే పార్టీల ప్రజా పోరాటాలు సక్సెస్ అవుతాయి. లేకుంటే మాత్రం విఫలమవుతాయి. ఈరోజు వైసీపీ చేపట్టిన నిరసనలు అదే పరిస్థితి కనిపించింది. వైసీపీ తనకు తానే పరీక్ష పెట్టుకుంది. కానీ అందుకు తగ్గట్టుగా ప్రిపేర్ కాలేదు. అందుకే దాని ప్రభావం స్పష్టంగా కనిపించింది. ప్రజల్లో నవ్వుల పాలయింది. ఈ ఎన్నికల్లో వైసిపి దారుణ పరాజయం చవిచూసింది. ఎంతలా అంటే 175 సీట్లకు 175 గెలుస్తామని బలంగా చెప్పుకొచ్చింది. కానీ కనీసం 11 స్థానాలు కూడా ఆ పార్టీకి దక్కలేదు. దీంతో పార్టీ ఉనికి ప్రశ్నార్థకం అవుతోంది. ఇక పార్టీకి భవిష్యత్తు లేదనుకుంటున్న నేతలు ఒక్కొక్కరు బయటకు వెళ్తున్నారు. అయితే ఇలా పార్టీకి గుడ్ బై చెబుతున్న వారి విషయంలో కూటమి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. వైసీపీ నాయకత్వానికి ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి ఆరునెలలే అవుతోంది. ఎట్టి పరిస్థితుల్లో కూటమికి అవకాశం ఇవ్వకూడదని భావిస్తున్న వైసిపి ప్రజల్లోకి వచ్చేందుకు నిర్ణయించింది. అయితే దారుణ పరాజయంతో నైరాస్యంలో ఉన్న పార్టీ శ్రేణులను సరైన రీతిలో అప్రమత్తం చేయలేకపోయింది.రాష్ట్రవ్యాప్తంగా రైతు సమస్యలపై ఈరోజు వైసిపి పోరాటానికి దిగింది. రైతుకు మద్దతు ధర కల్పించడంతోపాటు సాగు ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది వైసిపి నాయకత్వం. అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున జనాలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నది వ్యూహం. కానీ చాలా జిల్లాల్లో జనం లేక నిరసన కార్యక్రమాలు నిరసించాయి. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా.. వైసీపీకి క్షేత్రస్థాయిలో బలం లేదన్న వాదన తెరపైకి వచ్చింది. ఇది పార్టీ శ్రేణుల్లో మరింత ఆందోళనకు గురిచేసింది.కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతోంది. ప్రభుత్వానికి కొంత సమయం ఇస్తే బాగుంటుందన్న వాదన తెరపైకి వస్తోంది. కేవలం ఆవేశపూరితంగా వైసిపి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం ఏంటన్న ప్రశ్న వినిపిస్తోంది. కొద్దిరోజుల పాటు సమయం ఇచ్చి తరువాత ఆందోళన కార్యక్రమాలు చేపడితే కొంత ఫలితం ఉంటుందన్నది విశ్లేషకుల వాదన. ప్రజలు కూడా కూటమి ప్రభుత్వం ఏదో చేస్తోందన్న సంతృప్తితో ఉన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వంటివి జరిగితేనే ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసేది. అయితే దానికి కొంత సమయం పడుతుంది. కానీ అది ఏది చూసుకోకుండా వైసిపి నాయకత్వం ఆందోళనలకు పిలుపునివ్వడం విమర్శలకు గురవుతోంది. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన వైసిపి ఆందోళన కార్యక్రమాల్లో సీరియస్ లేకపోవడం ఆ పార్టీ శ్రేణులను మరింత గందరగోళానికి గురిచేసింది.

## లోకేష్ ప్రజాదర్బార్ కు వినతుల వెల్లువ

**తాడేపల్లి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** భూ సమస్యలతో కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, పథకాలు ఇప్పించాలని మరికొందరు... సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న ప్రజలకు ఆశాకిరణంలా కన్పిస్తున్నారు మంత్రి నారా లోకేష్. రాష్ట్రవ్యాప్తంగా తరలివస్తున్న బాధిత ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తున్నారు యువనేత లోకేష్. ఉండవల్లి నివాసంలో 52వరోజు నిర్వహించిన ప్రజాదర్బార్ కు వినతులు వెల్లువెత్తాయి. మంత్రి లోకేష్ ను కలుస్తున్న వారిలో వైసీపీ పాలనలో భూ బాధితులే అధికంగా ఉంటుండటంతో రెవిన్యూ, పోలీసు అధికారులు సమన్వయంగా సమస్యలకు పరిష్కారం చూపాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

## సైకిల్ ట్రాక్ ను తొలగించిన అధికారులు

**హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** గచ్చిబౌలి ఓ ఆర్ ఆర్ పక్కన ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్ ను అధికారులు తొలగించారు. భారత్ లో మొట్టమొదటి సోలార్ రూఫ్ టాప్ సైకిల్ ట్రాక్ గా గుర్తింపు పొందింది. గత ప్రభుత్వ హయాంలో 23 కిలోమీటర్ల మేర ప్రతిష్టాత్మకంగా సైకిల్ ట్రాక్ నిర్మించారు. కేసీఆర్ అనవాళ్ళ తొలగింపు కార్యక్రమంలో బాగంగా తొలగిస్తున్నారు అంటూ నెటిజన్లు మండిపడుతున్నారు.

# 52 శాతం మంది పురుషులకు గృహహింస



బెంగళూరు ఇంజనీర్ అతుల్ సుభాష్ తన భార్య, అత్తమామల వేధింపులతో విసిగిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు అతుల్ సుభాష్ సుమారు గంటన్నర వీడియో తీసి పోస్ట్ చేశాడు. అంతే కాకుండా 24 పేజీల సూసైడ్ నోట్‌ను కూడా వదిలిపెట్టాడు. అతుల్ సుభాష్‌కు న్యాయం చేయాలంటూ సోషల్ మీడియాలో ఇప్పుడు డిమాండ్ వినిపిస్తోంది. అతుల్ సుభాష్ ఆత్మహత్య లా అండ్ ఆర్డర్, సమాజంలో పురుషుల పట్ల ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేసింది. అతుల్ సుభాష్‌పై అతని భార్య చాలా తప్పుడు కేసులు పెట్టింది. అతుల్ ఇలాంటి ప్రమాదకరమైన చర్య తీసుకునేంత మేరకు తనను బలవంతం చేశారు. ఈ కేసు తర్వాత, పురుషులపై అఘాయిత్యాలపై సోషల్ మీడియాలో స్వరాలు లేవనెత్తాయి. భారతదేశంలో ఇది మొదటి కేసు కాదు, ఇంతకు ముందు కూడా చాలా మంది పురుషులు ఇలాంటి హింసకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు.బెంగళూరు టెకీ ఉద్యోగి అతుల్ సుభాష్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతని భార్య, అత్త, బావమరిదిని ప్రయాగ్‌రాజ్‌లో పోలీసులు అరెస్టు చేశారు. భార్య వేధింపులు భరించలేక 24 పేజీల లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు.భార్య వేధింపులు భరించలేక బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ ఆత్యహత్య కేసు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతుల్ భార్య నిఖితా సింఘానియాతోపాటు ఆమె తల్లి, సోదరుడుని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. బెంగళూరుకి చెందిన అతుల్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకోవడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తన భార్య వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని 24 పేజీల లేఖను రాసి అతుల్ చనిపోయాడు. తప్పుడు కేసులతో భార్యలు వేధిస్తే.. భర్తలకు చనిపోవడం తప్ప మరొక దారి లేదని వాపోయాడు. భర్త ఉద్యోగం చేయకపోయిన జాబ్ చేస్తున్న భార్యకు భరణం ఇవ్వాలని తన బాధను వ్యక్తపరిచాడు. మొదట కోటి రూపాయిలు ఇవ్వాలని అతుల్ భార్య డిమాండ్ చేసిందని ఆ తర్వాత రూ.3 కోట్లు ఇవ్వాలని డిమాండ్చేసిందని లేఖలో వెల్లడించాడు. చివరకు తన కొడుకును చూడటానికి కూడా రూ.30 లక్షలు డిమాండ్ చేసిందని అతుల్ ఆందోళన చెందాడు. కొందరు మహిళలు ఇలానే మగాళ్లను వేధించి వారి కన్నీటి చుక్కలతో డబ్బు పోగేసుకుంటున్నారని అతుల్ బాధపడ్డాడు.తన భార్య వేధింపులు భరించలేక నెల రోజులు ముందు నుంచే ఆత్మహత్య చేసుకోవడానికి ప్లాన్ చేశాడు. తన క్రెడిట్ కార్డు బిల్లులు, ఆఫీస్ వర్క్ అన్ని కూడా పూర్తి చేసి ప్లాన్ ప్రకారం ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో పోలీసులు భార్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో ఆమె తప్పించుకుని తిరుగింది. చివరకు పోలీసుల చేతికి చిక్కింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 అందరికీ సమాన హక్కులు కల్పిస్తోంది. కానీ చాలా సందర్భాలలో భారతదేశంలో అలా జరగదు. ఉదాహరణకు, మనం శాంతిభద్రతల గురించి మాట్లాడినట్లయితే, పోలీసులు, న్యాయవ్యవస్థ పురుషుల కంటే మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. దీనికి చాలా ఆధారాలు ఉన్నాయి. తాజా ఉదాహరణ గురించి మనం మాట్లాడుకుంటే, బెంగళూరు ఇంజనీర్ అతుల్ సుభాష్ ప్రస్తుతం దేశంలో చర్చనీయాంశంగా మారింది. మహిళలు కూడా ఆయన పట్ల తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. భారత్‌లో ఆత్మహత్యల వార్తలు అసాధారణం కాకపోయినా, ఈ ఆత్మహత్య దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీసింది. సోషల్ మీడియా వేదికగా భారత్‌లో మగవారి హక్కులపై పెద్ద చర్చ జరుగుతోంది.ముఖ్యంగా భారతీయ సమాజంలో తరతరాలుగా మహిళపై ఉండే వేధింపులు, అణచివేత నుంచి రక్షణ కల్పించడం కోసం ఏర్పాటు చేసిన చట్టాలు, కాలక్రమంలో పురుషుల పాలిట శాపంలా మారాయని వాదించే వారి సంఖ్య పెరిగింది.ఈ చట్టాలపై పోరాడుతూ, వీటి బాధితులకు అండగా అనేక స్వచ్ఛంద సంస్థలు మగవారి కోసం పోరాడుతున్నాయి. అటువంటి సంస్థలన్నీ ఇప్పుడు ఈ అతుల్ ఆత్మహత్య కేసును దేశంలో మగవారికి వ్యతిరేకంగా చట్టాల దుర్వినియోగానికి ఒక పెద్ద ఉదాహరణగా చూపుతున్నాయి.చట్టాల దుర్వినియోగం అరికట్టి, మగ-ఆడ అంటూ లింగ వివక్ష లేని చట్టాలు రావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.స్త్రీల వేధింపుల వల్ల మగ వారి మరణాలు గణనీయంగా ఉన్నాయని చెబుతోంది ఏకం న్యాయ ఫౌండేషన్. దీనిపై ఆ సంస్థ ఒక నివేదిక విడుదల చేసింది.ఆ నివేదిక ప్రకారం, 2023లో ఆ సంస్థ పరిశీలించిన కేసుల్లో భర్తను భార్య చంపిన సుమారు 306 కేసుల్లో 213 వివాహేతర సంబంధాల వల్ల, 55 కుటుంబ గొడవల వల్లా, మిగతావి ఇతర కారణాల వల్ల జరిగాయి.ఇక అదే ఏడాది వారు అధ్యయనం చేసిన 517 ఆత్మహత్య కేసుల్లో మగవారు మానసిక వేధింపుల వల్ల 235 మంది, కుటుంబ హింస వల్ల 22 మంది, వివాహేతర సంబంధాల వల్ల 47 మంది, తప్పుడు కేసుల వల్ల 45 మంది, ఇతర కారణాల వల్ల 168 మంది మరణించారు.ఈ మానసిక వేధింపులు అంటే భార్య లేదా ఆమె తరపు వారి నుంచి తప్పుడు కేసులు, ఆరోపణలు, జైలుకు పంపుతామనే బెదిరింపులు వంటివే ఎక్కువని చెబుతోంది ఆ నివేదిక.ఇక ఎన్సీఆర్బీ సమాచారం ప్రకారం 2022లో భారత్‌లో ఆత్మహత్య చేసుకున్న వారు 1,70,924 మంది. వారిలో ఆడ, మగ కలిపి కుటుంబ సమస్యల వల్ల 31.7 శాతం, వివాహ సంబంధిత సమస్యల వల్ల 4.8 శాతం, ప్రేమ వ్యవహారాల వల్ల 4.5 శాతం మరణించినట్టు తెలుస్తోంది.2021 కూడా దాదాపు ఇదే శాతంలో ఉన్నాయి. ఇలా చనిపోయిన వారిలో 2022లో మగవారు 71.8 శాతం కాగా, ఆడవారు 28.2, అలాగే 2021లో మగవారు 72.5 శాతం మంది చనిపోగా, ఆడవారు 27.4 శాతం మంది చనిపోయారు. అంటే ఆత్మహత్యల్లో ఆడవారి కంటే మగవారివి రెండింతలు ఎక్కువ ఉంటున్నాయి.అదే సందర్భంలో వివాహ సమస్యలు, అందులోనూ కట్నం వేధింపులు, పిల్లలు కలగకపోవడం అనే కారణాలతో చనిపోయే వారిలో మాత్రం మహిళల సంఖ్య ఎక్కువని ఎన్సీఆర్బీ డాటా చెబుతోంది.అయితే ఈ విషయం బాగా వివాదం కావడంతో పురుషుల పట్ల న్యాయ వ్యవస్థ, సామాజిక వ్యవస్థ అనుచిత వైఖరిని వెల్లడిస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. భారతదేశంలో 52.4శాతం మంది పురుషులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో గృహ హింసకు గురవుతున్నారు. వీరిలో దాదాపు 49శాతం మంది పురుషులు మానసిక వేధింపులకు గురవుతున్నారు. 6శాతం మంది శారీరక హింసకు గురవుతున్నారు.బ్రిటన్ ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్ నివేదిక ప్రకారం.. ఇంగ్లండ్‌లో గృహ హింసకు గురైన ప్రతి ముగ్గురిలో ఒకరు పురుషుడు. గృహ దుర్వినియోగం మొత్తం కేసులలో, 25శాతం పురుషులు బాధితులుగా గుర్తించారు. అంతే కాదు ప్రపంచంలోనే అగ్రరాజ్యం అమెరికాలోనూ ఈ సమస్య తక్కువేమీ కాదు. అమెరికాలో 44శాతం మంది పురుషులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో గృహ హింసకు గురవుతున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా భావించే ఫిన్‌లాండ్‌లో కూడా పురుషులపై అఘాయిత్యాల ఉదంతాలు కనిపిస్తున్నాయి. ఫిన్‌లాండ్‌లో గృహ హింసకు సంబంధించిన మొత్తం కేసుల్లో 31శాతం పురుషులు బాధితులుగా గుర్తించారు. భూటాన్‌లో 2023లో 778 కేసులు నమోదయ్యాయి. అందులో 69 మంది మెయిల్ బాధితులు ఉన్నారు.



# భారతదేశంలో పర్యావరణ అనుకూలంగా ఉండే బెస్ట్ రిసార్ట్‌లు ఇవీ

ప్రపంచం అపూర్వమైన వాతావరణ మార్పుల వైపు దూసుకుపోతుండడంతో, భారతదేశంలో పర్యావరణ అనుకూల రిసార్ట్‌లు గణనీయంగా పెరిగాయి. ఇలాంటి ప్రదేశాలకు వెళ్లడానికి ప్రజలు మరింత ఆసక్తి చూపిస్తున్నారు. మంచి వాతావరణం, ప్రశాంతమైన సమయం కోసం ఎంతో మంది వెయిట్ చేస్తున్నారు. ఇక ఇలాంటి ప్రదేశాలకు వెళ్లడానికి రీసెర్చ్ చేస్తుంటారు. మరి మంచి వెదర్ ఉంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఎంత ఖరీదు అయినా సరే ఒక రోజు ప్రశాంతంగా గడపాలి అనుకుంటున్నారు. మరి మన దేశంలో ఉన్న బెస్ట్ వెదర్ అనుకూల రెస్టారెంట్ లు ఏంటో చూసేద్దాం.

ప్రత్యేకంగా స్థానిక ఉత్పత్తులను ఉపయోగించడం నుంచి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం వరకు, ఈ లక్షణాలు సుస్థిరతతో లగ్జరీని మిళితం చేస్తాయి. పర్యావరణ వ్యవస్థలను సంరక్షించేటప్పుడు విశ్రాంతి తీసుకోవడానికి అవకాశాన్ని అందిస్తాయి. కాబట్టి, మీరు అనుకూలమైన రిసార్ట్. ఇది తత్వశాస్త్రాన్ని అనుసరించి దాని పరిసరాలతో సజావుగా మిళితం అవుతుంది. అస్సాంలోని డిఫ్లు రివర్ లాడ్జ్ బాధ్యతాయుతమైన పర్యాటకం, పర్యావరణ సుస్థిరతకు కట్టుబడి ఉంది. ఈ మోటైన లాడ్జ్ కజిరంగా నేషనల్ పార్క్ నుంచి 9 కి.మీ దూరంలో ఉంది. గోకర్ణలోని స్వస్వర పక్షుల పరిశీలన, హైకింగ్, నిర్మలమైన అటవీ తిరోగమనాల ద్వారా ప్రకృతితో మళ్లీ కనెక్ట్ అయ్యే అవకాశాలతో స్థిరమైన అభ్యాసాలను మిళితం చేస్తుంది. అద్భుతమైన సౌకర్యాలతో పర్యాటకులకు వసతితో కల్పిస్తాయి రిసార్ట్ లు. అంతేనా పసందైన భోజనం, వాటర్ స్పోర్ట్స్ , అడ్వెంచర్స్ గేమ్స్ వంటి సౌకర్యాలు కూడా ఫుల్ గా ఉంటాయి. స్విమ్మింగ్ పూల్స్, ప్రీమియం రూమ్‌లు కూడా ఉంటాయి. ఒక రోజు అలా సరదాగా వెళ్తే ఎంతో ఆనందంగా ఉంటుంది. అందుకే అలా ఓ సారి ఫ్యామిలీతో వెళ్తే ఎంతో ఆనందంగా, సంతోషంగా ఉంది. అయితే కొన్ని చాలా సుందరంగా ఉంటే మరికొన్ని మామూలు అందంతో అయినా సరే ఎంతో మందిని ఆకట్టుకుంటూ మనసుకు హాయిని కలిగిస్తున్నాయి. ఈ రిసార్ట్ ల ఖరీదు కూడా మరీ ఎక్కువ ఏం కాదు. కొన్ని బడ్జెట్ ఫ్రెండ్లీ తోనే మంచి ఆనందాన్ని పంచే రిసార్ట్ లు కూడా ఉన్నాయి.

# తెరమీదకు వీఆర్వో వ్యవస్థ

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థలో మళ్లీ మార్పులు రాబోతున్నాయి. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కొత్త ఆర్వోఆర్ చట్టం అమల్లోకి రాబోతుంది. ఇదిలా ఉంటే? తిరిగి వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలను పునరుద్ధరించేందుకు సిద్ధమైంది. వచ్చే ఏడాది నుంచి ఈ కొత్త మార్పులు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.రెవెన్యూ శాఖ ప్రక్షాళనలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో పనిచేసే గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను 2020 సెప్టెంబర్ లో రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫలితంగా 7,039 వీఆర్వో పోస్టులు రద్దయ్యాయి. అప్పట్నుంచి? గ్రామస్థాయిలో భూ వ్యవహారా లకు సంబంధించి ప్రత్యేకంగా అంటూ సిబ్బంది ఎవరూ లేరు. ప్రతిది తహశీల్దార్ కార్యాలయమే పర్యవేక్షిస్తూ వస్తోంది. వీఆర్వోలు పెద్దఎత్తున లంచాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఎప్పట్నుంచో ఉన్నాయి. రెవెన్యూ రికార్డుల తారుమారుకు కూడా వీఆర్వోలే ప్రధాన బాధ్యులని గత బీఆర్ఎస్ ప్రభుత్వం భావించింది. రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన జరగాలంటే వీఆర్వో వ్యవస్థ ఉండరాదన్న ఉద్దేశంతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ దిశగా నిర్ణయం తీసుకున్నారు. అయితే సర్కార్ నిర్ణయంపై వీఆర్వోలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ... చివరికి వెనక్కి తగ్గారు. వీరందర్నీ? పలు శాఖల్లోకి కూడా సర్దుబాటు చేసింది.వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థల రద్దుతో క్షేత్రస్థాయిలో పలు సమస్యలు తెరపైకి వస్తున్నాయి. ఏదైనా భూసమస్య లేదా ఇతర అంశాలకు సంబంధించిన సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలంటే? తప్పనిసరిగా ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోంది. గతంలో వీఆర్వోలకు ఫిర్యాదు చేయటం లేదా వారి దృష్టికి తీసుకెళ్తే? సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడేవి. లేదా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లేది. ప్రస్తుతం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలు లేకపోవటంతో?. స్థానికంగా ఉండే వాళ్లు తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అయితే ధరణి ఆన్ లైన్ సేవలు వచ్చిన తర్వాత? చాలా సేవలు ఆన్ లైన్ ద్వారానే జరిగిపోతున్నాయి. తద్వారా చాలా అంశాల్లో ప్రజలకు ఇబ్బందులు తగ్గినప్పటికీ? కొన్నింటిపరంగా ఇబ్బందులు తప్పటం లేదు..!తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గత ప్రభుత్వ నిర్ణయాలను పునసమీక్షిస్తోంది. ఇందులో భాగంగా.. కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తీసుకురానుంది. ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది. ముసాయిదా బిల్లును సిద్ధం చేసి?. ప్రజాభిప్రాయాలను కూడా సేకరించింది. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే?. కొత్త ఆర్వోఆర్('ది తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్ బిల్-2024') ముసాయిదాను ప్రవేశపెట్టి చట్టంగా మార్చే పనిలో ఉందిఈ ముసాయిదా ప్రకారం?.. తహసీల్దార్లతోపాటు ఆర్డీవోలకూ మ్యుటేషన్ చేసే అధికారం ఇవ్వనుంది. మ్యుటేషన్ సమయంలో విచారణకు అవకాశం కల్పిస్తుండగా? తప్పుగా తేలితే మ్యుటేషన్ నిలిపివేసే అధికారాలను కట్టబెట్టనుంది. ప్రతి భూకమతానికి భూ ఆధార్ ఉండనుంది. హక్కుల బదలాయింపు జరగ్గానే గ్రామ పహాణీలో నమోదయ్యేలా చర్యలు తీసుకుంటారు. అప్పీల్, రివిజన్‌లకు వెసులుబాటు కల్పిస్తూ బిల్లును రూపొందించారు.ఈ ముసాయిదా బిల్లు పేర్కొన్న వివరాల ప్రకారం?.. ప్రతి భూకమతానికి తాత్కాలిక, శాశ్వత భూదార్ (ప్రత్యేక గుర్తింపు సంఖ్య) ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత రికార్డులను పరిశీలించి తాత్కాలిక సంఖ్య ఇస్తారు. సర్వే చేసిన తర్వాత శాశ్వత భూదార్ కేటాయిస్తారు. 2020లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్ట ప్రకారం? చాలా ఇబ్బందులు ఉన్నాయి.అప్పీల్, రివిజన్ వ్యవస్థలు లేకపోవటంతో భూ యజమానులకు అనేక సమస్యలు ఏర్పడ్డాయి. కలెక్టర్లకు ఎక్కువ అధికారాలు ఉండటంతో క్షేత్రస్థాయిలోని అధికారులు ఏం చేయలేని పరిస్థితి ఉండేది. అయితే కొత్త చట్టంలో మూడంచెల అప్పిలేట్ అథారిటీలను నియమించనున్నారు. తహసీల్దారు, ఆర్డీవోల మ్యుటేషన్లపై అభ్యంతరాలను స్వీకరించే అవకాశం ఉంది. త్వరలోనే ఈ చట్టానికి సంబంధించి పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.మరోవైపు వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలను కూడా పునరుద్ధరించాలని సర్కార్ నిర్ణయించింది. ఇదే విషయంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలుమార్లు కీలక ప్రకటనలు చేశారు. వచ్చే సంక్రాంతి లోపు రాష్ట్రంలోని 10,956 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ అధికారులను నియమిస్తామని చెప్పుకొచ్చారు. దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కరంలో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని సర్కార్ గుర్తించింది. వీఆర్వోలు, వీఆర్ఏ లు లేకపోవటంతో? ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయని భావిస్తోంది. రెవెన్యూ రికార్డుల నిర్వహణలో కూడా క్షేత్రస్థాయిలో అధికారులు లేకపోవటం పెద్ద సమస్యగా మారుతోందని గుర్తించింది. ఈ క్రమంలోనే? తిరిగి పాత రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధించాలని యోచిస్తోంది. తద్వారా ప్రజలకు ఉండే ఇబ్బందుల పరిష్కారం సులవుగా అవుతుందని భావిస్తోంది. ఇందుకు సంబంధించి వచ్చే జనవరిలో కీలక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. పునరుద్ధరణలో భాగంగా కేవలం వీఆర్వోలు మాత్రమే ఉంటారా..? వీఆర్ఏలను కూడా తీసుకువస్తుందా..? అనేది చూడాలి?!

# హైదరాబాద్ కు విదేశీ పక్షిలు...



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** తెలంగాణ రాజధాని భాగ్యనగరాన్ని లేక్ సిటి అంటారు. అడుగడుగునా చెరువులతో.. పుష్కలంగా నీళ్లతో కళకళలాడుతుంటుంది. ఇక్కడి వేలాది చెరువులు, కుంటల కారణంగానే.. ఓ వైపు నగర అవసరాలు, అనేక జీవ జాతుల మనుగడ సాధ్యమవుతోంది. కానీ.. విచ్చలవిడి చెరువుల విధ్వంసంతో పరిస్థితులు దారుణంగా మారిపోయాయి. ఈ తరుణంలో తెలంగాణ ముఖ్యమంత్రి మదిలో పురుడుపోసుకుని కార్యరూపం దాల్చిన హైడ్రా.. ప్రకృతికి ఓ వరంలా మారింది. ప్రకృతి పునరుజ్జీవానికి కీలక అడుగుగా మారగా.. వలస పక్షిల ఆనవాళ్లు తిరిగి హైదారాబాద్ చెరువుల్లో కనిపిస్తున్నాయి.హైదరాబాద్ చెరువులు విదేశీ పక్షిలు సహజ ఆవాసాలుగా ఉంటుండేవి. కానీ.. ఏళ్లుగా వాటి రాక మన చెరువుల్లో బాగా తగ్గిపోయింది. చెరువుల కబ్జా, మురుగు కాలువలు చెరువుల్లో కలవడంతో అవి రావడం మానేశాయి. కానీ.. ఇటీవల కొన్ని విదేశీ పక్షలు మన చెరువుల్లో కనువిందు చేస్తున్నాయి. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో పంచుకున్నారు. దాంతో.. ఆయన ఆలోచనలకు, ప్రకృతికి చేసిన మంచి పనికి.. అనేక మంది పర్యావరణవేత్తలు, ప్రకృతి ప్రేమికులు అభినందనలు తెలుపుతున్నారు. రాజకీయ ఒత్తిళ్లు, ప్రముఖుల అలకల్ని లెక్కచేయకుండా.. సీఎం అనుసరించిన, అనుసరిస్తున్న విధానాలు.. పది కాలాల పాటు తెలంగాణ నేల గుర్తు పెట్టుకుంటుదని, వాటి ఫలితాలు తరాల పాటు ఇక్కడి ప్రజలకు అందుతాయంటూ ప్రశంసిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దార్శనికతతో తెలంగాణ హరిత విప్లవానికి సరికొత్త నాంది పలికింది. సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాల్ని అందిస్తున్నాయి. పట్టణ ప్రణాళిక, పునరుత్పాదక ఇంధనం, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పునరుద్ధరణలో విప్లవాత్మక విధానాలు అనుసరిస్తూ తెలంగాణకు పచ్చని హారాన్ని తొడిగేందుకు ప్రయత్నిస్తున్నారు. తద్వారా స్థిరమైన భవిష్యత్తును అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే విప్లవాత్మకంగా చేపట్టిన హైడ్రా ప్రాజెక్టు ద్వారా 75 సరస్సుల్లోని కబ్జాలపై ఉక్కుపాదం మోపి..వాటి పునరుద్ధరణకు వేగంగా చర్యలు చేపట్టారు. అదే బాటలో మరో 2,000 సరస్సుల్లో పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి. ఈ కార్యక్రమాలన్నీ పూర్తయితే.. నిర్జీవమైన నీటి వనరులను మళ్లీ పునరుజ్జీవం వస్తుందని అంటున్నారు. హైదరాబాద్ లో చెరువులు, కుంటలు అభివృద్ధి సాధిస్తే.. జీవవైవిధ్యం మెరుగవడంతో పాటు భూగర్భ జలాలను తిరిగి నింపడంలో కీలకంగా పనిచేస్తోంది. వలస పక్షులను తిరిగి తెలంగాణకు రావడం ఇందులో భాగమే అంటున్నారు. పునరుద్ధరణ పొందిన సరస్సులకు ఫ్లెమింగోలు, ఎర్ర ముక్కు ఫ్లైక్యాచర్ వంటి జాతులు.. ఇక్కడి చెరువుల్లో దర్శనమిస్తున్నాయి. అలా?హైదరాబాద్‌లోని అమీన్‌పూర్ సరస్సులో అరుదైన ఎర్రటి ఫ్లైక్యాచర్‌లు కనిపించగా.. సీఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ ద్వారా హర్షం వ్యక్తం చేశారు. కోటి మంది జనాభాతో నిత్యం లక్షల మంది రోడ్లపై ప్రయాణిస్తుంటారు. అందుకే.. వీరి ప్రయాణాన్ని పర్యావరణ అనుకూలంగా మలిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభావంతమైన చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు నగరంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమైన మెట్రోను మిగతా నగరమంతటికీ అనుసంధానించడం ద్వారా వేగవంతమైన, ప్రకృతి అనుకూల రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే.. వేలాది ఆర్టీసీ డీజిల్ బస్సుల్ని క్రమంగా ఎలక్ట్రికల్ వాహనాలుగా మార్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పెరగనున్న అవసరాలను తీర్చేందుకు విద్యుత్ బస్సుల కొనుగోలుకు పచ్చజెండా ఊపింది. ఈ కారణంగా.. రోజూ లక్షల లీటర్ల ఇంధనం ఆదా అవ్వడంతో పాటు దాని నుంచి వచ్చే ఉద్గారాలకు చెక్ పెట్టినట్లు అవుతుందని పర్యావరణ వేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌ను మోడల్ గ్రీన్ సిటీగా మారేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. తెలంగాణలో గ్రీనరీ పెంచేందుకు, కాలుష్య కారకాల్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలకు వేగంగా పచ్చజెండా ఊపుతున్నారు. ఇప్పటికే.. కాలుష్య కారకాలు విడుదల చేస్తాయని భావిస్తున్న ఫార్మా సంస్థల్ని సిటీకి దూరంగా ఏర్పాటు చేయడంతో పాటు అత్యాధునిక సాంకేతికతలు వినియోగించి.. వాటి నుంచి వచ్చే ఎలాంటి కాలుష్యాలు గాలిలోకి విడుదల కాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. నగరంలోని గొలుసుకట్టు చెరువుల్ని పునరుద్ధరించడంతో పాటు వాటిలో కలిసే కాలుష్యాల్ని అరికట్టేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే.. జీరో వేస్టేజ్ హౌసింగ్ కాంప్లేక్స్ ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఆసక్తి చూపిస్తోంది. ఈ స్థిరమైన ప్రాజెక్ట్‌లు పునరుత్పాదక శక్తి, సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ, నీటి సంరక్షణ సాంకేతికతలతో పని చేస్తాయని చెబుతున్నారు.తెలంగాణ ఎనర్జీ గ్రిడ్‌లో.. సోలార్ ప్లాంట్‌ల అనుసంధాన చేయడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అలాగే.. కాలుష్యానికి, మురుగుకు సంకేతంగా మారిన మూసిని ప్రక్షాళన చేయడమే కాక.. నది మొత్తాన్ని సుందరీకరించేందుకు నిర్ణయించడాన్ని రేవంత్ రెడ్డి దార్శనికతకు నిదర్శనంగా చెబుతున్నారు. పైగా.. మూసీ నదిలో బాపూ ఘాట్ ఏర్పాటు, గాంధీ యాత్రా స్థలా ఏర్పాటు ద్వారా పర్యావరణ. పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలనుకుంటోంది. దీని ద్వారా సుస్థిరతను, పర్యావరణ బాధ్యతతో సాంస్కృతిక వారసత్వాన్ని మిళితం చేయాలనే ఆలోచనను అభినందిస్తున్నారు. వాతావరణ సమస్యల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చురుకైన విధానాలు తెలంగాణకు మాత్రమే వరం కాదు. దేశానికే ఆదర్శం అంటూ ప్రశంసిస్తున్నారు.. పర్యావరణ వేత్తలు.

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** మంచు కుటుంబ తగాదాలో కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. మోహన్ బాబు చిన్న కొడుకు మంచు మనోజ్, ఆయన భార్య మౌనిక రాజకీయ రంగ ప్రవేశానికి సర్వం సిద్ధమైనట్టు ప్రచారం చక్కర్లు కొడుతోంది. ఈ పొలిటికల్ అరంగేట్రానికి ఆళ్లగడ్డ వేదిక కానున్నట్టు సమాచారం. సోమవారం, మాజీ ఎమ్మెల్యే శోభానాగిరెడ్డి జయంతి. ఈ సందర్భంగా ఆళ్లగడ్డలో వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మనోజ్, మౌనిక దంపతులకు ఆహ్వానం వెళ్లింది. అయితే వీరిద్దరూ ఏకంగా వెయ్యి కార్లతో భారీ ర్యాలీగా వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. అనంతరం, భూమా ఘాట్ నుంచి రాజకీయ ఆరంగేట్రంపై ప్రకటన చేస్తారని చర్చ నడుస్తోంది. అందులో భాగంగా తమ బలం నిరూపించుకునేందుకు ఇలా ర్యాలీగా వస్తున్నారనే సమాచారం. భూమా కుటుంబంలో ప్రస్తుతం టీడీపీ నుంచి నాగిరెడ్డి పెద్ద కూతురు అఖియప్రియ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. అయితే, అఖిలప్రియతో ఉన్న కొన్ని ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో మౌనిక.. జనసేన వైపు చూస్తున్నారనే టాక్ నడుస్తోంది. ఈ కారణంగానే జనసేనలో చేరుతున్నట్టు వార్తలు వినిపిస్తుయి. జనసేనలో ఉంటే టికెట్ కూడా దక్కే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక, మౌనిక పొలిటికల్ ఎంట్రీపై మనోజ్ గతంలోనే కీలక కామెంట్స్ చేశారు. అంతకుముందు తిరుమల దర్శనానికి వెళ్లిన సమయంలో మనోజ్ మాట్లాడుతూ.. మౌనిక రాజకీయాల్లోకి వెళ్లితే కచ్చితంగా తన మద్దతు ఉంటుందన్నారు. ఇదే సమయంలో తనకు మాత్రం రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి లేదన్నారు. రాజకీయాల్లోకి రాకపోయినప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే కోరిక మాత్రం తనకు ఉందన్నారు. నిజానికి, భూమా కుటుంబం రాజకీయాల్లో ఎప్పటి నుంచో ఉంది. భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డిలు కర్నూలు జిల్లా రాజకీయాల్లో కీలక నేతలు.. వారి మరణం తర్వాత భూమా నాగిరెడ్డి పెద్ద కుమార్తె అఖిలప్రియ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఆమె 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున ఆళ్లగడ్డ నుంచి పోటీచేసి విజయం సాధించారు. తండ్రి నాగిరెడ్డి నంద్యాల నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత ఇద్దరు టీడీపీలో చేరగా.. కొంతకాలానికి నాగిరెడ్డి మృతి చెందారు. ఇక, భూమా జగత్‌విఖ్యాత్ రెడ్డి కూడా రాజకీయాల్లో ఉన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల బాధ్యతల్ని భూమా కుటుంబమే చూసుకుంటోంది. ఇప్పుడు భూమా మౌనిక పొలిటికల్ ఎంట్రీపై చర్చ జరుగుతోంది. ఇదిలావుండగా, తన పొలిటికల్ ఎంట్రీపై జరుగుతున్న ప్రచారంపై మనోజ్ స్పందించారు. ప్రస్తుతానికి ఏమీ మాట్లాడలేనని అన్నారు. అత్త గారి జయంతి నాడు మొదటిసారి తమ కూతురు దేవసేన శోభను ఆళ్లగడ్డ తీసుకొచ్చామని, జయంతి రోజు తీసుకొద్దామనే ఇన్నాళ్లు ఇక్కడకు తీసుకురాలేదు. తమ కుటుంబం, సోదరులు, స్నేహితులతో కలిసి ఇక్కడకు వచ్చానన్నారు. కానీ రాజకీయాల్లోకి రావటాన్ని మాత్రం కొట్టిపారేయలేదు. కాబట్టి, మనోజ్ మౌనిక పొలిటికల్ ఎంట్రీ ఖాయమనే అనుకోవచ్చు.

## నల్లరంగు దుస్తులు ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న నిరసన



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 17:** లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. నల్ల రంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని ఎమ్మె ల్యేలు అసెంబ్లీకి హాజరయ్యారు. ఇదేమి రాజ్యం.. ఖాకీ రాజ్యం.. దోపిడి రాజ్యం, లాఠీ రాజ్యం.. లూఠీ రాజ్యం, రైతులకు సంకెళ్లా సిగ్గు సిగ్గు అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు. లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాసనమండలి సభ్యులు కూడా మండలిలో నల్లరంగు దుస్తులు ధరించి నిరసన తెలిపారు. అంతకుముందు పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ, రైతుల అరెస్టుపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఈ అంశాలపై సభలో చర్చించడానికి అనుమతించాలంటూ స్పీకర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వాయిదా తీర్మానం అందజేశారు.

## వినూత్న రీతిలో ప్రియాంక గాంధీ నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17 :** పార్లమెంట్‌కు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పలు అంశాలపై వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు. నిన్న 'పాలస్తీనా' బ్యాగ్‌తో పార్లమెంట్‌కు హాజరైన ప్రియాంక.. మంగళవారం 'బంగ్లాదేశ్' బ్యాగ్‌తో దర్శనమిచ్చారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'బంగ్లాదేశ్ మైనారిటీల పక్షాన నిలవండి' అంటూ రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు సైతం ఇదే బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో నిరసన తెలిపారు.

## డ్రా దిశగా బ్రిస్బేన్ మూడవ టెస్ట్



బ్రిస్బేన్ టెస్టులో వర్షం.. కేఎల్ రాహుల్, జడేజా హాఫ్ సెంచరీలు.. చివరి వికెట్ పడకుండా బుమ్రా, ఆకాశ్ దీప్ పోరాటం టీమిండియాను ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కించాయి. ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే మరో 33 పరుగులు అవసరమైన వేళ 9వ వికెట్ పడినా.. చివరి వికెట్ కు బుమ్రా, ఆకాశ్ దీప్ అజేయంగా 39 పరుగులు జోడించడంతో టీమ్ ఊపిరి పీల్చుకుంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్లకు 252 రన్స్ చేసింది. బ్రిస్బేన్ టెస్టులో ఒక దశలో టీమిండియాకు ఫాలో ఆన్ తప్పదనిపించింది. 44 పరుగులకే 4 వికెట్లు, 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన సమయంలో కేఎల్ రాహుల్ (84), రవీంద్ర జడేజా (77) పోరాటం టీమ్ ను ఆదుకుంది. ఆ తర్వాత ఈ గండం నుంచి గట్టెక్కిస్తాడనుకున్న జడేజా కీలకమైన సమయంలో ఔటైనా.. చివరి వికెట్ పడకుండా బుమ్రా, ఆకాశ్ దీప్ చేసిన పోరాటం అసామాన్యం అని చెప్పొచ్చు. వర్షం వల్ల తరచూ అంతరాయాలు కలుగుతున్న ఈ టెస్టులో టీమిండియాను కచ్చితంగా ఫాలో ఆన్ ఆడిస్తే గెలవచ్చని ఆస్ట్రేలియా భావించింది. కానీ బుమ్రా, ఆకాశ్ దీప్ జోడీ ఆ అవకాశం ఇవ్వలేదు. ఊహకందని రీతిలో ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ ఇద్దరూ చివరి వికెట్ కు ఇప్పటికే 39 పరుగులు జోడించారు. ఇందులో ఆకాశ్ దీప్ చేసిన పరుగులే 27 కావడం విశేషం. అందులో రెండు ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. బుమ్రా కూడా 10 పరుగులతో అజేయంగా ఉన్నాడు. వీళ్లిద్దరూ వికెట్ కాపాడుకోవడంతో ఫాలో ఆన్ గండం గట్టెక్కడానికి కావాల్సిన 246 పరుగుల మార్క్ ను టీమిండియా అందుకుంది. ఆ స్కోరు దాటగానే



ఆకాశ్ దీప్ ఓ భారీ సిక్స్ కూడా కొట్టాడు. ఆ సమయంలో వెలుతురు సరిగా లేదంటూ ఆటను నిలిపేశారు. దీంతో నాలుగో రోజు ముగిసే సమయానికి ఇండియన్ టీమ్ తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్లకు 252 రన్స్ చేసింది. ఇంకా 193 పరుగులు వెనుకబడి ఉంది.బ్రిస్బేన్ టెస్ట్ ఇక డ్రా అవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ టెస్టు తొలి రోజు ఆట 90 శాతానికిపైగా తుడిచిపెట్టుకుపోయింది. తర్వాతి మూడు రోజులు కూడా వరుణుడు తరుచూ అడ్డుపడుతూనే ఉన్నాడు. దీంతో నాలుగు రోజులు కలిపి కేవలం 191 ఓవర్లు మాత్రమే సాధ్యమయ్యాయి. చివరి రోజు కూడా వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. దీనికితోడు టీమిండియా ఫాలో ఆన్ తప్పించుకోవడంతో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ ఆడాల్సిందే. చివరి రోజు ఇండియన్ టీమ్ చివరి వికెట్ ను త్వరగా తీసి.. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ లో వేగంగా పరుగులు చేసి రోహిత్ సేనకు కంగారూలు సవాలు విసురుతారా లేక మ్యాచ్ డ్రా కోసమే ఆడతారా అన్నది చూడాలి. చివరి రోజు వర్షం ఆటంకం కలిగించకపోతే మాత్రం ఈ మ్యాచ్ లో ఫలితం కోసం ఆస్ట్రేలియా కచ్చితంగా ప్రయత్నిస్తుందనడంలో సందేహం లేదు.



నేపాల్ ప్రీమియర్ లీగ్ (ఎన్పీఎల్)లో ఒక ఫన్నీ సన్నివేశం చోటు చేసుకుంది. కర్నాలీ యాక్స్, ఫార్ వెస్ట్ రాయల్స్ జట్ల మ్యాచ్ జరగగా.. కర్నాలీ జట్టుకు చెందిన ఓ బ్యాటర్ కామెడీగా స్టంపౌట్ అయ్యాడు. ఈ ఔట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వాస్తవానికి స్పిన్నర్ వేసిన ఆ బంతిని మెయిన్ అంపైర్ వైడ్‌గా ఇచ్చాడు. ఆ బంతిని చేతుల్లోకి తీసుకోవడంలో కీపర్ విఫలమయ్యాడు. దాంతో బంతి ఎక్కడ ఉందో కనీసం చూసుకోకుండా పరుగు కోసం ప్రయత్నించిన బ్యాటర్.. స్టంపౌట్ అయ్యాడు. దాంతో ఒకే బంతికి.. ఒకే సారి మెయిన్ అంపైర్ వైడ్ ఇవ్వగా.. స్క్వేర్ లెగ్ అంపైర్ ఔట్ ఇచ్చారు. ఫార్ వెస్ట్ జట్టు బౌలర్ హిమ్మత్ సింగ్ తన ఓవర్‌లోని ఆఖరి బంతిని లెగ్ సైడ్ వైడ్ రూపంలో విసిరాడు. దాంతో ఆ బంతిని హిట్ చేయడానికి ప్రయత్నించినా బ్యాటర్ బిపిన్ శర్మ విఫలమయ్యాడు. వికెట్ల వెనుక ఆ బంతిని చేతుల్లోకి తీసుకోవడంలో వికెట్ కీపర్ కూడా తొలుత ఫెయిలయ్యాడు. అయితే.. బంతి కీపర్ ప్యాడ్స్ మధ్యలో ఇరుక్కుంది. కానీ.. బ్యాటర్ బిపిన్ శర్మకు బంతి ఎక్కడుందో తెలుసుకోలేకపోయాడు. బంతి వికెట్ కీపర్‌ను దాటి వెనక్కి వెళ్లిపోయింది అనుకుని.. పరుగు కోసం క్రీజు వెలుపలికి వచ్చాడు. అయితే.. కాళ్ల మధ్య ఇరుక్కుని ఉన్న బంతిని తీసుకున్న వికెట్ కీపర్ క్షణాల్లో బెయిల్స్ ఎగరగొట్టేశాడు. దాంతో ఆశ్చర్యపోయిన బిపిన్ శర్మ నిరాశగా పెవిలియన్ బాట పట్టాల్సి వచ్చింది.

## ఎల్ రాహుల్ క్యాచ్‌ను నేలపాలు చేసిన స్టీవ్‌స్మిత్



భారత్‌తో బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో స్టీవ్‌స్మిత్ చేసిన చిన్న తప్పిదం ఆస్ట్రేలియా జట్టుకి శాపంగా మారింది. మ్యాచ్‌లో నాలుగో రోజైన మంగళవారం ఆట మొదటి బంతికే ఆస్ట్రేలియా జట్టుకు వికెట్ దక్కే అవకాశం లభించింది. టీమిండియా ఓపెనర్ కేఎల్ రాహుల్.. సింపుల్‌గా స్లిప్‌లో స్టీవ్‌స్మిత్‌కి క్యాచ్ ఇచ్చాడు. కానీ.. సులువుగా అందుకోవాల్సిన క్యాచ్‌ను తత్తరపాటులో స్టీవ్‌స్మిత్ నేలపాలు చేశాడు. ఆ క్యాచ్ చేజారినప్పుడు కేఎల్ రాహుల్ స్కోరు 33 పరుగులుకాగా.. ఔట్ అయ్యే సమయానికి అతను 139 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో 84 పరుగులు చేశాడు. భారత్ జట్టులో కేఎల్ రాహుల్ టాప్ స్కోరర్‌కాగా.. ఒకవేళ మొదటి బంతికే అతను ఔట్ అయ్యి ఉంటే.. మ్యాచ్‌పై టీమిండియా కచ్చితంగా పట్టుకోల్పోయేది. వాస్తవానికి స్టీవ్‌స్మిత్ మంచి ఫీల్డర్. మరీ ముఖ్యంగా టెస్టుల్లో అతను స్లిప్‌లో అద్భుతంగా క్యాచ్‌లు పడుతుంటాడు. కానీ.. ఆట ఆరంభంలోనే కావడంతో కాస్త ఉదాసీనంగా ఉన్నట్లు కనిపించింది. దాంతో మంచి క్యాచింగ్ పొజిషన్‌లో బంతి చేతుల్లోకి వెళ్లినా.. దాన్ని ఒడిసి పట్టుకోలేకపోయాడు. అయితే.. ఎట్టకేలకి కేఎల్ రాహుల్ క్యాచ్‌ని మరోసారి స్లిప్‌లోనే స్టీవ్‌స్మిత్ అందుకున్నాడు. ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లియాన్ బౌలింగ్‌లో బంతిని కట్ చేసేందుకు కేటఎల్ రాహుల్ ప్రయత్నించాడు. షాట్ అతను ఆశించిన విధంగానే కనెక్ట్ అయ్యింది. కానీ స్లిప్‌లో తన పక్క నుంచి గాల్లో వెళ్తున్న బంతిని పక్కకి డైవ్ చేస్తూ ఒంటిచేత్తో స్టీవ్‌స్మిత్ క్యాచ్‌గా అందుకున్నాడు. దాంతో కేఎల్ రాహుల్‌కి సెంచరీ చేజారింది. కానీ.. స్టీవ్‌స్మిత్ తప్పిదం ఖరీదు.. 51 పరుగులు. ఒకవేళ కేఎల్ రాహుల్ 33 పరుగుల వద్ద ఔట్ అయిపోయి ఉండి ఉంటే.. భారత్ కచ్చితంగా ఫాలోఆన్ ఆడాల్సి వచ్చేది.

## రోహిత్, కోహ్లీలను నేను తిట్టలేదు: అనిల్ కుంబ్లే



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలను తాను విమర్శించినట్లు సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారం అవాస్తవమని దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే అన్నాడు. తాను ఎవరినీ విమర్శించలేదని స్పష్టం చేశాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో టీమిండియా తడబడుతోంది.దాంతో రోహిత్ శర్మ కెప్టెన్సీ, విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌పై అనిల్ కుంబ్లే ఘాటు వ్యాఖ్యలు చేసినట్లు సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. రోహిత్ శర్మ కెప్టెన్సీ తనకు అర్థం కావడం లేదని, ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేసే ప్రణాళికలు లేకపోవడం ఏంటని కుంబ్లే అన్నట్లు కొందరు ఆకతాయిలు ఫేక్ పోస్ట్‌లు సృష్టించారు. అంతేకాకుండా తొలి ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లీ విఫలమైన అనంతరం.. కుంబ్లే ఘాటు వ్యాఖ్యలు చేశారని అసత్య ప్రచారం చేశారు. గత ఐదేళ్లుగా కోహ్లీ సరిగ్గా ఆడటం లేదని, అతన్ని ఎవరూ ప్రశ్నించడం లేదని కుంబ్లే మండిపడినట్లు పోస్ట్‌లు క్రియేట్ చేశారు. కోహ్లీ లగేజీ సర్దుకొని లండన్ సెటిల్ అవ్వడం ఉత్తమమని కుంబ్లే అన్నట్లు ప్రచారం జరిగింది. అయితే ఈ నకిలీ వార్తలపై కుంబ్లే స్పందించాడు. వాటితో తనకు ఎలాంటి సంబంధం లేదని ఎక్స్‌వేదికగా స్పష్టం చేశాడు. 'కొన్ని సోషల్ మీడియా ఖాతాలు నా ఫొటోను ఉపయోగిస్తూ నేను అనని మాటలు అన్నట్లు ఫేక్ పోస్ట్‌లు సృష్టించాయి. అవి నా దృష్టికి వచ్చాయి. ఆ ఖాతాలు.. వాటిలో సమాచారంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ వ్యాఖ్యలు నేను చేయలేదు. ఇలాంటి వాటి విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి. సోషల్ మీడియా వచ్చే ప్రతీదాన్ని నమ్మొద్దు. ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు అది సరైనదో కాదో క్రాస్ చెక్ చేసుకోవాలి. నా అధికారిక సోషల్ మీడియా ఖాతాల నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మండి.'అని కుంబ్లే ఎక్స్ వేదికగా అభిమానులను కోరాడు.

## రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలుపై జోరుగా ప్రచారం





టెస్ట్ ఫార్మాట్‌లో పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సంచలన నిర్ణయం తీసుకున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గబ్బా టెస్ట్ అనంతరం రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ రోహిత్ శర్మ(10) దారుణంగా విఫలమయ్యాడు.ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బౌలింగ్‌లో రోహిత్ కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. గుడ్ లెంగ్త్ బాల్‌ను డ్రైవ్ షాట్ ఆడే ప్రయత్నం చేసి మూల్యం చెల్లించుకున్నాడు. కేఎల్ రాహుల్ కోసం నెంబర్ 6లో బ్యాటింగ్‌కు వచ్చిన రోహిత్.. ఎదుర్కొన్న తొలి బంతి నుంచే చాలా అసౌకర్యంగా కనిపించాడు. ముఖ్యంగా అతని ఫుట్‌వర్క్ చాలా పేలవంగా కనిపించింది. బంతి వచ్చేవరకు ఎదురు చూసేంత ఓపిక అతని ఆటలో కనిపించలేదు. క్రీజులో ఏ మాత్రం కదలకుండా షాట్ ఆడి మూల్యం చెల్లించుకున్నాడు.దాంతో తీవ్ర అసంతృప్తికి గురైన రోహిత్ శర్మ తన గ్లౌజ్‌లను డగౌట్ వద్దే పడేసి డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లాడు. ఈ ఘటన అందర్నీ షాక్‌కు గురి చేసింది. వరుసగా విఫలమవుతుండటంతో రోహిత్ భావోద్వేగపూరితమైన నిర్ణయం తీసుకున్నాడా? అనే చర్చ మొదలైంది. గబ్బా టెస్ట్ ముగిసిన తర్వాత సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతాడనే ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. గతంలో మహేంద్ర సింగ్ ధోనీ కూడా ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ధోనీ తరహాలోనే రోహిత్ సైతం సంచలన నిర్ణయం తీసుకుంటాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఈ సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌ల్లో 6 స్థానంలో బ్యాటింగ్ చేసిన రోహిత్.. మూడింటిలోనూ దారుణంగా విఫలమయ్యాడు. గత రెండేళ్ల నుంచి సుదీర్ఘ ఫార్మాట్‌లో రోహిత్ ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. మొత్తం 10 టెస్ట్‌లు.. 18 ఇన్నింగ్స్‌ల్లో 621 పరుగులు మాత్రమే చేశాడు. అతని టెస్ట్ కెరీర్ బ్యాటింగ్ సగటు 45 కాగా.. ఈ 18 ఇన్నింగ్స్‌ల్లో యావరేజ్ 34. ముఖ్యంగా స్వదేశంలో 62 యావరేజ్‌తో ఆడే రోహిత్ శర్మ.. విదేశాల్లో మాత్రం 33 సగటు మాత్రమే నమోదు చేశాడు. ఇప్పటికే టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. టెస్ట్, వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు రోహిత్ శర్మ ప్రకటించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 అనంతరం వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉన్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది.డబ్ల్యూటీసీ ఫైనల్ తర్వాత సుదీర్ఘ ఫార్మాట్‌కు కూడా రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని ప్రచారం జరిగి.. భారత్ ఫైనల్ చేరే అవకాశాలు కనిపించడం లేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని గెలిస్తేనే భారత్‌కు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కనుంది. ఇప్పటికే రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాలంటూ నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

# జనసేన పార్టీలో చేరుతున్నారనే ప్రచారంపై మంచు క్లారిటీ

## శోభా నాగిరెడ్డి జయంతి సందర్భంగానే ఇక్కడకు వచ్చా : మంచుమనోజ్




మంచు మనోజ్ రాజకీయాల్లోకి రాబోతున్నాడనే వార్త ఇటీవల వైరల్‌గా మారింది. మంచు ఫ్యామిలీతో విబేధాలు కలకలం రేపుతున్న తరుణంలో మనోజ్ జనసేనలోకి చేరుతాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తన పొలిటికల్ ఎంట్రీపై మంచు మనోజ్ క్లారిటీ ఇచ్చాడు. శోభా నాగిరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం నాడు ఆళ్లగడ్డకు వచ్చిన మంచు మనోజ్.. రాజకీయాల్లోకి రాబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. పొలిటికల్ ఎంట్రీపై ప్రస్తుతానికి తానేమీ చెప్పలేనంటూ విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. మీరు జనసేనలోకి వెళ్లబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై ఏం సమాధానం చెబుతారని అడగ్గా.. నో కామెంట్స్ అంటూ నవ్వుతూ వెళ్లిపోయాడు. తన అత్తయ్య శోభా నాగిరెడ్డి జయంతి సందర్భంగా నివాళులు అర్పించేందుకు మాత్రమే ఆళ్లగడ్డకు వచ్చినట్లు మంచు మనోజ్ వివరించారు. తమ కూతురు దేవసేన శోభను తొలిసారిగా ఆళ్లగడ్డకు తీసుకొచ్చామని చెప్పారు. జయంతి రోజునే తీసుకొద్దామనే ఉద్దేశంతో ఇన్నాళ్లూ ఇక్కడకు తీసుకురాలేదని తెలిపారు. మా ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి ఇక్కడకు వచ్చారని అన్నారు. తన కోసం ఆళ్లగడ్డకు తరలివచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# టాలీవుడ్ మరింత దగ్గరగా విజయ్‌సేతుపతి



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని విజయ్ సేతుపతి. ఈ స్టార్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం విడుదల పార్ట్ 2. కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మక్కళ్ సెల్వన్ టీం ప్రమోషన్స్‌లో భాగంగా హైదరాబాద్‌లో సందడి చేసింది. కాగా సైరా నరసింహారెడ్డి సినిమాలో కీలక పాత్రలో నటించిన విజయ్ సేతుపతి.. లీడ్ రోల్‌లో డైరెక్ట్‌గా తెలుగు సినిమా మాత్రం చేయలేదు. ప్రమోషన్స్ సందర్భంగా విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చే విషయంపై క్లారిటీ ఇచ్చాడు. టాలీవుడ్ దర్శకులు సిద్ధం చేసిన కథలను వింటున్నానని.. తెలుగు సినిమా డెబ్యూకు అవకాశముందని హింట్ ఇచ్చేశాడు. టాలీవుడ్ డెబ్యూపై స్పందిస్తూ.. నేను అదే పనిలో ఉన్నా. త్వరలోనే అది జరుగవచ్చన్నాడు విజయ్ సేతుపతి. ఇప్పుడీ కామెంట్స్‌తో అభిమానులు, మూవీ లవర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇదే నిజమైతే మరి విజయ్ సేతుపతిని తెలుగులో ఎలివేట్ చేసే ఆ దర్శకుడెవరన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా విడుదల పార్ట్ 2లో సూరి మరో ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# హీరోలకు అదొక హెచ్చరిక

## అల్లు అర్జున్ అరెస్టుపై సుమన్ కామెంట్



ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనకు సంబంధించిన టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు బన్నీ. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా పలువురు సెలబ్రిటీలు తమ స్పందనను తెలియజేశారు. తాజాగా ఈ విషయమై సీనియర్ నటుడు సుమన్ స్పందించారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం సరైంది కాదన్నాడు సుమన్. థియేటర్ వాళ్లే హీరోలను పిలుస్తుంటారు. తనను కూడా అప్పట్లో పిలిచేవారని.. తాము ఎప్పుడొస్తారో చెబితే థియేటర్ వాళ్లు ఏర్పాట్లు చేస్తామంటారన్నాడు. హీరో వచ్చినప్పుడు అతడితోపాటు జనాల రద్దీని నియంత్రించే బాధ్యతంతా కూడా థియేటర్ యాజమాన్యానిదేనన్నాడు. హీరోను ఇలా అరెస్ట్ చేయడం తప్పన్న సుమన్.. ఏదేమైనా జరిగిన ఘటనను మార్చలేం. కానీ ఇక ముందు హీరోలకు హెచ్చరిక.. హీరోలు అలా వెళ్లినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చూశాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను ప్రస్తుతానికి తాను కలవలేక పోతున్నానంటూ.. త్వరలో వారి కుటుంబాన్ని కలుస్తానని ఇప్పటికే ఎక్స్ ద్వారా క్లారిటీ ఇచ్చాడు అల్లు అర్జున్.

# ఏడాదికో సినిమా చేయాలనుకుంటున్నా...



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు అమీర్ ఖాన్. ఇండస్ట్రీకి ఎన్నో సూపర్ హిట్స్ అందించిన అమీర్ ఖాన్.. చాలా రోజులుగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నాడు. తాజాగా ఓ చిట్‌చాట్ సెషన్‌లో ఈ స్టార్ హీరో చేసిన కామెంట్స్ అభిమానులు, ఫాలోవర్లలో ఫుల్ జోష్ నింపుతున్నాయి. ఓ నటుడిగా ఏడాదికో సినిమా చేయాలని అనుకుంటున్నానన్నాడు అమీర్‌ఖాన్. అంతేకాదు వచ్చే పదేళ్లలో మరిన్ని సినిమాలను నిర్మించాలనుకుంటున్నానన్నాడు. అంతేకాదు తన డ్రీమ్ ప్రాజెక్ట్ మహాభారత్‌ను తెరకెక్కించాలనుకుంటున్నట్టు చెప్పాడు. ఒకవేళ నేను ఈ సినిమా చేయగలిగితే.. ఈ ప్రాజెక్టుతో ప్రతీ భారతీయుడు గర్వపడేలా చేయాలని, భారతదేశం గురించి ప్రపంచానికి చూపించాలనుకుంటున్నానన్నాడు. అవార్డ్స్ షోలకు నో చెప్పడం గురించి ప్రశ్నించగా.. సినిమా అనేది సబ్జెక్ట్ ఓరియెంటెడ్‌గా సాగుతుంది.. ప్రతీ సినిమా సొంత కథను కలిగి ఉంటుందని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం సితారే జమీన్ పర్, కూలీ, లాహొర్ 1947 సినిమాలు అమీర్ ఖాన్ ఖాతాలో ఉన్నాయి. తలైవా నటిస్తోన్న కూలీ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుండగా.. సతారే జమీన్ పర్, లాహొర్ 1947 చిత్రాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. 2022లో వచ్చిన లాల్ సింగ్ చద్దా సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. దీంతో హీరోగా కొత్త సినిమాలేమి ప్రకటించలేదు. మరి తాజా కామెంట్స్‌తో అమీర్‌ఖాన్ నుంచి ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలుండబోతున్నాయని అర్థం చేసుకోవచ్చు.




# తొలిసారి నాగచైనత్యను శోభిత అప్పుడే చూసిందంట..!



టాలీవుడ్ సెలబ్రిటీలు అక్కినేని నాగచైతన్య–శోభిత ధూళిపాళ్ల ఇటీవలే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారని తెలిసిందే. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ ఇద్దరు తమ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను తాజాగా ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. 2018లో నాగార్జున నివాసంలో నాగచైతన్య–శోభిత తొలిసారి కలిశారట. స్పై సినిమా గూడఛారిలో తన యాక్టింగ్‌కు ఇంప్రెస్ అయి చైతూ నాన్న నాగార్జున ఇంటికి ఆహ్వానించారని చెప్పింది శోభిత. ఇక సోషల్ మీడియాలో ఒకరినొకరు యాడ్ చేసుకున్న వీరిద్దరూ 2022లో మొదటి సారి చిట్ చాట్ చేశారు. ఆహారం పట్ల తమకున్న ఇష్టం, ప్రేమ గురించి నెట్టింట షేర్ చేసుకున్నారు. ఇద్దరూ ఎప్పుడు కలిసినా ఆహారం గురించి చర్చించుకునేవాళ్లమంది శోభిత. చైతూ తనను తెలుగులో మాట్లాడమని ఎప్పుడూ అడిగేవాడని.. తెలుగులో మాట్లాడటం వల్ల తమ రిలేషన్‌షిప్ మరింత బలపడిందని చెప్పింది. ఇక రెండు వారాల తర్వాత నాగ చైతన్య తనతో కలిసి లంచ్ చేయడానికి ఫ్లైట్‌లో ముంబైకి వచ్చాడని శోభిత పేర్కొంది. అది చాలా మనోహరమైన విషయం. నేను నెట్టింట టెక్స్టింగ్ చేసేందుకు.. సోషల్ మీడియాలో కమ్యూనికేట్ చేయడానికి అభిమానిని కాదని.. అమెజాన్ ప్రైమ్ వీడియో ఈవెంట్‌లో



తాము మళ్లీ కలుసుకున్నామని.. తాను రెడ్ డ్రెస్‌లో ఉండగా.. చైతూ బ్లూ సూట్‌లో ఉన్నాడంటూ చెప్పుకొచ్చింది చెప్పింది. తాము తొలిసారి ముంబైలోని ఓ కేఫ్‌లో కలుసుకున్నామన్న శోభిత.. అప్పుడు తాను ముంబైలో..నాగచైతన్య హైదరాబాద్‌లో ఉండేవాళ్లమంది. తన కోసం చైతూ తరచూ హైదరాబాద్ నుంచి ముంబైకి వచ్చేవాడని తెలిపింది. ఇప్పుడీ కామెంట్స నెట్టింట వైరల్ అవుతున్నాయి. నాగచైతన్య ఫ్యామిలీ న్యూఇయర్ వేడుకలకు నన్ను ఆహ్వానించారు. ఆ తర్వాతి ఏడాదే చైతన్య తన కుటుంబాన్ని కలిశాడని చెప్పింది శోభిత. ఒకరినొకరు అర్థం చేసుకున్న తర్వాత ఈ ఏడాది గోవాలో పెళ్లి ప్రపోజల్ తీసుకొచ్చినట్టు చెప్పింది.

# స్పీరిట్‌లో మృణాల్..!



అరంగేట్రం చేసిన అనతికాలంలోనే తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది మరాఠీ భామ మృణల్ ఠాకూర్. సీతారామం, హాయ్ నాన్న చిత్రాల్లో ఈ భామ అభినయానికి ప్రశంసలు లభించాయి. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ హిందీ సినిమాలపై ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ నాలుగు ప్రాజెక్ట్సలో నటిస్తూ బిజీగా ఉంది. తాజా సమాచారం ప్రకారం ఈ భామ తెలుగులో బంపరాఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది. ప్రభాస్ 'స్పిరిట్' చిత్రంలో ఆమె కథానాయికగా నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి. సందీప్‌రెడ్డి వంగా డైరెక్ట్ చేయబోతున్న 'స్పిరిట్' మూవీ ఇప్పటికే పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా ఇదే కావడంతో భారీ అంచనాలేర్పడ్డాయి. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ దశలో ఉ ంది. జనవరిలో షూటింగ్ మొదలుకానున్నట్లు సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్ ఖరారయ్యే అవకాశాలున్నాయని ముంబయి సినీ సర్కిల్స్‌లో వార్తలొస్తున్నాయి. ఇదే గనుక నిజమైతే మృణాల్ ఠాకూర్ కెరీర్‌లోనే ఇదే అతిపెద్ద ఆఫర్ అవుతుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.